ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 98 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

కరెంట్ కోతలపై కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో కరెంట్ కోతలకు 'కాంగ్-నినో' కారణమన్న కేటీఆర్

కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురక

సింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ

జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ

రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్



2



హెచ్ 1 బీ ఫ్రాడ్‌పై అమెరికా

2

దర్యాప్తు ముమ్మరం

ఐటీ కంపెనీల్లో ఆందోళన

రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం

అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు

ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు

పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం



2

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది. రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)



'ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు'

ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

2

ఇంటి ముంగిటకే మీసేవ సర్వీసులు పేరిట డోర్ డెలివరీ సర్వీసెస్‌కు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకున్నట్లయితే ఎగ్జిక్యూటివ్ ఇంటి వద్దకే వస్తారు. ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు పేరిట మీ సేవ డోర్ డెలివరీ సర్వీసెస్‌కు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండలంలో మంత్రి దీనికి సంబంధించిన పోర్టర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసినా లేదా మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకున్నట్లయితే మీ సేవ ఎగ్జిక్యూటివ్ ఇంటి వద్దకే వస్తారని పేర్కొన్నారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)



గ్లోబల్ సమిట్‌పై

2

అంతర్జాతీయ రోడ్‌షోలు

సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

డిసెంబరు 7–9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌కు ప్రచారం కోసం తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న దేశాల్లో అంతర్జాతీయ రోడ్‌షోలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఏ దేశంలో ఏ రంగం నుంచి పెట్టుబడులు రావడానికి అవకాశాలున్నాయో అధ్యయనం చేసి, దానికనుగుణంగా రోడ్‌షోల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గ్లోబల్ సమిట్ సన్నాహక సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... ''ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో ప్రపంచస్థాయి సదస్సు ఇది. దీని ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేయాలి. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. సదస్సు నిర్వహణ పర్యవేక్షణకు దాదాపు 10 ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేశాం. ప్రతి కమిటీకి ఒక సీనియర్ అధికారి నేతృత్వం వహిస్తారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

జూరాలకు సాగునీరు విడుదల



డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు

నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం

విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ

కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం

2



తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది. విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ ఇచ్చింది. కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజా ప్రతినిధుల భేటీలో నిర్ణయం తీసుకున్నారు.

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.

3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు

జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి.

- బెంగళూరు, సెప్టెంబర్ 23 (సింగిడి)

రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

జూరాల నీటి విడుదలపై కేటీఆర్

జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

పోరాడితో పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్

రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య


2

నయీం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

ప్రధాన సూత్రధారి ఉమామహేష్ సహా ఇద్దరి అరెస్ట్

అదుపులో మొత్తం 11 మంది నిందితులు

2



న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

గవర్నర్ ను కలిసి వినతిపత్రం అందించిన జగన్

కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్న జగన్

లోకేశ్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్

శాప్ కార్యాలయం వద్ద దాడి చేసి, బాధితులపైనే కేసులు పెట్టారని ఆరోపణ

2

చర్చలు విఫలం

ఐదు రోజులు బ్యాంకులు బంద్!

సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె

2

శ్రీకాకుళం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం

నలుగురు దుర్మరణం

ఒకరికి తీవ్ర గాయాలు.. శ్రీకాకుళం జిల్లాలో విషాదం

2

శ్రీకాకుళం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టాలు దాటుతున్న ఐదుగురు యువకులను రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో విషాదం నెలకొంది. వీరిలో నలుగురు ప్రాణాలు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమీపంలోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

- శ్రీకాకుళం (సింగిడి)

నిమజ్జన వేడుకలకు భారీ భద్రత

హైదరాబాద్‌లో 20 వేల మంది పోలీసులు,

ఇతర జిల్లాల్లో 8,400 మంది సిబ్బంది: పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్



హైదరాబాద్ నగరంలో వినాయక విగ్రహాల నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. నిమజ్జన ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేశ్ వేడుకలకు సంబంధించి సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వీడియోలు వైరల్ చేస్తున్నారని, పాత లేదా నకిలీ వీడియోలను పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

2



వైన్స్, బార్లు బంద్

ఈ నెల 25న హైదరాబాద్ లో గణేశ్ మహా నిమజ్జనం

జంట నగరాల పరిధిలో మద్యం విక్రయాలు బంద్

స్టార్ హోటళ్లు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 25న (శుక్రవారం) జరగనున్న ప్రధాన గణేశ్ మహా నిమజ్జనం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పలు ముఖ్యమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి.

- హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు బీజేపీ కొత్త ఇంచార్జ్‌లు

నియమించిన అధిష్ఠానం

ఏపీ బీజేపీ ఇంచార్జ్‌గా అర్వింద్ భదౌరియా

తెలంగాణ ఇంచార్జ్‌గా సునీల్ భన్సల్

ఒడిశా ఇంచార్జ్‌గా పురందేశ్వరి

2

రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే ఏకైక లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం పార్టీ సంస్థాగత యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ–ఇంచార్జ్‌ల జాబితాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధికారికంగా ప్రకటించారు.

- న్యూఢిల్లీ (సింగిడి)



ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi గురువారం 24 సెప్టెంబర్ 2026

జూరాలకు సాగునీరు విడుదల

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడిపై వివరించి నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తికి శివ కుమార్ అంగీకరించారు. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు

మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేసి జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృందాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. ఈ పరిణామాల నడుమ మంగళవారం బెంగళూరు వెళ్లిన మంత్రుల బృందం నీటి విడుదలపై కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మరోసారి భేటీ అవుదామని డీకే సూచనతో మళ్లీ జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం వెలువడింది. పాలమూరు రైతుల కోసం నీటి విడుదలకు అంగీకరించిన డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరఫున రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇది చక్కటి నిదర్శనమని పేర్కొన్నారు.

సాగునీరు విడుదల

కర్ణాటక సానుకూల నిర్ణయంతో జూరాల జలాశయం కాలువలకు అధికారులు తిరిగి సాగునీటిని విడుదల చేశారు. ఈ నెల 14న జూరాల ఆయకట్టు కింద ఉన్న కుడి, ఎడమ కాలువలకు అధికారులు సాగునీటిని నిలిపేశారు. దీంతో సాగునీటిని వెంటనే విడుదల చేయాలంటూ రైతులు.. గత వారం నుంచి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. అన్నదాతలకు మద్దతుగా ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా ఆందోళనలు చేపట్టాయి. ఈ పరిణామాల మధ్య కర్ణాటక సర్కార్‌తో చర్చలు ఫలించి నీటి విడుదలకు మార్గం సుగమమైంది. ఇదే సమయంలో జూరాలకు స్వల్పంగా వరద పెరిగిందని అధికారులు తెలిపారు. సాగునీటి విడుదలను పునరుద్ధరించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



న్యాయం జరిగే వరకు
పోరాటం కొనసాగిస్తాం

విజయవాడ, సెప్టెంబర్ 23 (సింగిడి)

డీఎస్సీ అక్రమాలపై విజయవాడలోని క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యాలయం వద్ద తమ పార్టీ నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారని, ఈ సందర్భంగా తమ నేతలపై దాడి జరిగిందని వైసీపీ అధినేత జగన్ నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని జగన్ డిమాండ్ చేశారు. గవర్నర్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, డీఎస్సీ కుంభకోణం ఎలా జరిగిందో ఆధారాలతో సహా గవర్నర్ కు వివరించినట్లు తెలిపారు. శాప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకున్నప్పటికీ, అదే సమయంలో, అదే ప్రదేశంలో టీడీపీ గూండాలు ధర్నా నిర్వహించారని ఆరోపించారు. గతంలో 'సాక్షి' కార్యాలయాలపై దాడి చేసిన వారే ఈ దాడిలో పాల్గొని, నిరుద్యోగ యువత, వైసీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బాధితులపైనే ప్రభుత్వం తీవ్రమైన సెక్షన్లతో కేసులు నమోదు చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ రెండు ఘటనలతో పాటు డీఎస్సీ పరీక్షల నిర్వహణ నుంచి అభ్యర్థుల నియామకాల వరకు జరిగిన అక్రమాల తీరును గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు జగన్ వివరించారు. ఎస్‌సీఈఆర్‌టీకి నేతృత్వం వహిస్తున్న ఒకే వ్యక్తికి ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ పరీక్షల్లో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంక్ వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదని, ఇది ప్రశ్నపత్రం లీక్ అయిందనడానికి నిదర్శనమని వైసీపీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రత్యేక జీవోలు జారీ చేసి, నియామకాలు పూర్తయ్యాక వాటిని రద్దు చేశారని, ఇది అక్రమాలకు బలమైన ఆధారమని జగన్ అన్నారు. కొందరు అభ్యర్థులు కనీసం టెట్ పరీక్ష కూడా రాయకుండానే ఉద్యోగాలు పొందారని, ఈ విధంగా 372 మందిని నిబంధనలకు విరుద్ధంగా నియమించారని ఆరోపించారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోని సాఫ్ట్‌బాల్, జూడో సంఘాలు జారీ చేసిన నకిలీ క్రీడా ధ్రువపత్రాలతో కొందరు ఉద్యోగాలు సంపాదించారని, ఈ విషయంలో శాప్, సంబంధిత సంఘాల మధ్య పరస్పర విరుద్ధ ప్రకటనలు వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాల అమ్మకాలకు సంబంధించిన ఆడియో, వీడియో ఆధారాలు సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని జగన్ విమర్శించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అన్ని ఆధారాలు ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నందున, మంత్రి లోకేశ్ రాజీనామా చేసి, సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని జగన్ గుర్తుచేశారు. ఈ అక్రమాలపై న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఉద్యోగ సంఘాలు పీఆర్సీ అమలు కోసం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం డీఏలకే పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. పీఆర్సీపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది.

గ్లోబల్ సమిట్‌పై అంతర్జాతీయ రోడ్‌షోలు

సమిట్‌పై ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు డిజిటల్, సోషల్ మీడియా వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. వార్‌రూం ద్వారా రోజూ సాయంత్రం పనుల పురోగతిని తనిఖీ చేయాలి'' అని సూచించారు. బతుకమ్మ పండగ ప్రాశస్త్యం, తెలంగాణ సంప్రదాయాలు, ఇక్కడి ప్రత్యేక వంటకాలు తెలియజేసేలా ఏర్పాట్లు ఉండాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడానికి ఇదొక అద్భుత అవకాశమని పేర్కొన్నారు.

నిమజ్జన వేడుకలకు భారీ భద్రత

అదేవిధంగా గణేశ్ మండపాల వద్ద అసభ్యకరమైన వల్గర్ పాటలు మరియు డ్యాన్స్‌లపై ఫిర్యాదులు అందాయని తెలిపారు.నిమజ్జన వేడుకల భద్రత కోసం హైదరాబాద్‌లో 20 వేల మంది పోలీసులు, ఇతర జిల్లాల్లో 8,400 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని సీపీ తెలిపారు. ఖైరతాబాద్ మరియు బాలాపూర్ గణేశ్ శోభాయాత్రకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వినాయక చవితి వేడుకల పర్యవేక్షణ కోసం ఈసారి ఏఐ (ంతీబీ తిటతిఇతిజీశ్రీ ఎనిబివశ్రీశ్రీతిణవనిఇవ) టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర పరిశీలనకు 24 డ్రోన్లను వాడుతుండగా, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు 10 వేల సీసీ కెమెరాలను అనుసంధానించారు. హుస్సేనసాగర చుట్టూ 100 హైరైజ్ కెమెరాలను ఏర్పాటు చేశారు.నిమజ్జన విధుల్లో 25 క్రైమ్ విభాగాల టీమ్‌లు పనిచేస్తాయని, చైన్ స్నాచింగ్‌లు, ఇతర చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. అలాగే మహిళల రక్షణ కోసం షీటీమ్‌లు కూడా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. నిమజ్జన వేడుకల్లో డీజేల వినియోగంపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖైరతాబాద్ గణేశ్ దర్శనానికి ఇవాళ అర్ధరాత్రి 12 గంటల వరకే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎల్లుండి ట్యాంకబెండ్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో ప్రత్యేక ట్రాఫిక ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఈనెల 25న ప్రైవేటు బస్సులు, ఇతర ప్రైవేటు ట్రక్కులకు నగరంలోకి ప్రవేశం ఉండదని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

వైన్స్, బార్లు బంద్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 25న (శుక్రవారం) జరగనున్న ప్రధాన గణేశ్ మహా నిమజ్జనం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పలు ముఖ్యమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి. మహా నిమజ్జనం, భారీ శోభాయాత్రల వల్ల నగరంలో ఏర్పడే రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 25న తెలంగాణ హైకోర్టుతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబార్డినేట్ కోర్టులన్నింటికీ సెలవు ప్రకటిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెలవుకు బదులుగా డిసెంబర్ 5వ తేదీ శనివారాన్ని వర్కింగ్ డేగా ప్రకటించారు. మరొకవైపు ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి కావడానికి వీలుగా మద్యం విక్రయాలపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్ లో సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైన్ షాపులు, కల్లు కాంపౌండ్లు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులలోని బార్లకు మాత్రం ఈ ఆంక్షల నుంచి మినహాయింపునిచ్చారు.

రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత



స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

నయీం హత్య కేసులో
మరో ముగ్గురి అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో రౌడీషీటర్ మహమ్మద్ నయీం హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి సహా ముగ్గురిని నాగోల్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. ఖమ్మంకు చెందిన కె.ఉమామహేష్ అలియాస్ జేకే మహేష్ (34), సాయి నగర్‌కు చెందిన మహమ్మద్ మున్నా అలియాస్ బోలె (47), ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దుగ్గిరాల కార్తీక (29)లను ఎల్.బి.నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 14న బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీమ్‌పై నిందితులు వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 16న ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారి ఉమామహేష్ మాత్రం అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. తాజాగా అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. నయీం, ఉమామహేష్ బాల్య స్నేహితులు. చిన్నతనం నుంచే నేరాలకు పాల్పడటంతో ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొంతకాలంగా ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు చేస్తూ ఉండేవారు. ఓ రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లో విభేదాలు రావడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, ఉమా మహేష్ ఖమ్మంలో సోలార్ ప్యానల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కాగా ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలు ఒకరిపై ఒకరు కక్ష పెంచుకునేలా దారితీసింది. నయీంను హత్య చేసేందుకు ఈ నెల 13న ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఉమా మహేష్ తన అనుచరులతో కలిసి పథకం రచించి మరుసటి రోజు ఖమ్మం నుంచి నిందితులు కారులో హైదరాబాద్‌కు చేరుకున్నారు. మున్నా ద్వారా నయీంకు ఫోన్ చేసి అతడి ఆచూకీ తెలుసుకున్నారు. బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీం ఉన్నట్లు నిర్ధారించుకుని అక్కడికి వెళ్లి అతడి కళ్లలో కారం చల్లి వెంబడించిన నిందితులు.. హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మంది అరెస్టు కాగా.. తాజాగా మరో ముగ్గురి అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య 11కు చేరింది. కాగా ఈ కేసులో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఐపీఎస్ బి.సుమతి ఆదేశాలతో ఎల్.బి.నగర్ డీసీపీ బి.అనురాధ, ఎస్ఓటి ఏసీపీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో నాగోల్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి ప్రధాన సూత్రధారి ఉమామహేష్‌తో పాటు మరో పదిమంది నిందితులను అరెస్టు చేసినట్లు నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.



28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు
బీజేపీ కొత్త ఇంచార్జ్‌లు

ప్రాంతీయ రాజకీయ సమీకరణలు, ఎన్నికల వ్యూహాలను ప్రామాణికంగా తీసుకుని కీలక నేతలకు ఈ బాధ్యతలు కట్టబెట్టారు.

తెలంగాణ: సునీల్ భన్సల్ ఇంచార్జ్‌గా వ్యవహరించనుండగా, అభయ్ పాటిల్, రేఖా శర్మ సహ-ఇంచార్జ్‌లుగా నియమితులయ్యారు. (సునీల్ భన్సల్ పశ్చిమ బెంగాల్ ఇంచార్జ్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారు).

ఆంధ్రప్రదేశ్: అర్వింద్ ధర్మపురియా ఇంచార్జ్‌గా, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ సహ-ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు.

తమిళనాడు: రామ్ మాధవ్ ఇంచార్జ్‌గా ఎంపికవ్వగా, కో-ఇంచార్జ్‌లుగా డీకే అరుణ, నిర్మల్ కుమార్ సురానా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఒడిశా: దగ్గుబాటి పురందేశ్వరి ఇంచార్జ్‌గా, డాక్టర్ స్వదేశ్ సింగ్ సహ-ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

కర్ణాటక: హరీశ్ ద్వివేది ఇంచార్జ్‌గా... తెలంగాణకు చెందిన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు సహ-ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు.

ఉత్తర ప్రదేశ్: దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న యూపీకి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు. ఆయనకు తోడుగా నలుగురు సహ-ఇంచార్జ్‌లను కేటాయించారు.

మహారాష్ట్ర: బైజయంత్ జయ్ పాండా ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు. ఆయనకు సహాయంగా అమిత్ మాలవీయ, సదానంద్ షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్‌లను సహ-ఇంచార్జ్‌లుగా నియమించారు.

ఛత్తీస్‌గఢ్ – హర్యానా: మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి ఈ రెండు రాష్ట్రాల ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు.

ఢిల్లీ: డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే ఇంచార్జ్‌గా, జాంయాంగ్ త్సేరింగ్ నామ్‌గ్యాల్, దర్శనాబెన్ జర్దోష్‌లను కో-ఇంచార్జ్‌లుగా నియమించారు.

గుజరాత్: తరుణ్ చుగ్ ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

హిమాచల్ ప్రదేశ్: శ్రీకాంత్ శర్మ ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నారు.

మధ్యప్రదేశ్: మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేవ్ ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

చర్చలు విఫలం

న్యూఢిల్లీ (సింగిడి)

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి.వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు

కరెంట్ కోతలపై
కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (సింగిడి)

రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది 'ఎల్ నినో' ప్రభావం కాదని, పాలకుల అసమర్థత వల్లే తలెత్తిన 'కాంగ్-నినో' (కాంగ్రెస్ నినో) అని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



శ్రీకాకుళం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం
నలుగురు దుర్మరణం

శ్రీకాకుళం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టాలు దాటుతున్న ఐదుగురు యువకులను రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు ఢకొీట్టడంతో విషాదం నెలకొంది. వీరిలో నలుగురు ప్రాణాలు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమీపంలోని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. టెక్కలి మండలం రావివలస సమీపంలో ఈ విషాద ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో రాజ్య రాణి ఎక్స్ ప్రెస్ రూర్కెలా నుండి గుణుపూర్ వెళుతోన్నట్లు సమాచారం. ప్రస్తుతానికి అందిన సమాచారం ప్రకారం మృతులు, గాయపడిన వ్యక్తి డమర ప్రాంతానికి చెందినవారిగా ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, రైల్వే అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, మృతుల వివరాలను సేకరిస్తున్నారు. ఈ రైలు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

'ఇంటి ముంగిటకే మీ సేవ సర్వీసులు'

ఇంటి వద్దనే జనన లేదా మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు, ఈసీ కాపీలు, పోలీసు శాఖ సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు ఇలా మీ సేవ ద్వారా అందించే అన్ని ముఖ్యమైన పౌర సేవల డెలివరీ చేస్తారని మంత్రి వివరించారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, మీ సేవ వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. తొలి దశలో క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామని మంత్రి వివరించారు.

హెచ్ 1బీ ఫ్రాడ్‌పై అమెరికా
దర్యాప్తు ముమ్మరం..

న్యూఢిల్లీ (సింగిడి)

అమెరికాలో ప్రకంపనలు సృష్టిస్తున్న హెచ్ 1 బీ వీసాల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్ 1 బీ సహా ఇతర ఫారిన్-లేబర్ ప్రోగ్రామ్‌లలో ఏకంగా 20 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.8 లక్షల కోట్లకు పైగా) భారీ మోసం జరిగినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని అమెరికా కార్మిక శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆంథోనీ డి'ఎస్పోసిటో సంచలన ఆరోపణలు చేశారు. ఈ మోసాలపై కేసులు నమోదు చేస్తున్నామని, త్వరలోనే అరెస్టులు ఉంటాయని ఆయన హెచ్చరించారు.వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని వైట్ హౌస్ టాస్క్‌ఫోర్స్‌తో కలిసి జరిపిన పరిశీలనలో ఈ భారీ మోసం వెలుగు చూసిందని ఆంథోనీ డి'ఎస్పోసిటో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X'లో పేర్కొన్నారు. "మేము చర్యలు తీసుకుంటున్నాం. కేసులు సిద్ధమవుతున్నాయి. సంకెళ్లు బిగించబోతున్నాం," అని ఆయన తన పోస్టులో తీవ్రంగా హెచ్చరించారు.

అయితే, ఈ 20 బిలియన్ డాలర్ల సంఖ్యను ఎలా లెక్కించారనే దానిపై స్పష్టమైన ఆడిట్ నివేదిక గానీ, కేసుల వారీగా వివరాలు గానీ, కోర్టు ఫైలింగులు గానీ ఇంతవరకు బహిర్గతం కాలేదు. ఈ ఆరోపణలకు సంబంధించి ఏ కంపెనీలు లేదా వ్యక్తులపై కేసులు ఉన్నాయో కూడా డి'ఎస్పోసిటో వెల్లడించలేదు.

దర్యాప్తు ముమ్మరం.. కంపెనీలపై చర్యలు

హెచ్ 1 బీ వీసా ప్రోగ్రామ్, పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ (PERM) వ్యవస్థలో జరుగుతున్న మోసాలు, మానవ అక్రమ రవాణాపై అమెరికా కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం జూలై 8, 2026న అధికారికంగా దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా నకిలీ దరఖాస్తులు, బలవంతపు వేతన వసూళ్లు, తక్కువ జీతాలకు విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం వంటి అంశాలపై దృష్టి సారించారు.
ఈ దర్యాప్తులో భాగంగా ఇప్పటికే పలు కీలక టెక్నాలజీ కంపెనీలపై చర్యలు తీసుకున్నారు. సెప్టెంబర్ 8న ప్రముఖ ఐటీ సంస్థలు కాగ్నిజెంట్, క్రోడెరాల PERM ఫైలింగ్‌లను సస

ముందస్తు గుర్తింపుతో గుండె వ్యాధులను నియంత్రించవచ్చు

- యశోద ఆసుపత్రి వైద్యులు గురురాజ్ ప్రమోద్



సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సింగిడి): ప్రస్తుత కాలంలో అనేక మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా గుండె సమస్యలను నియంత్రించవచ్చని సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు గురురాజ్ ప్రమోద్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పలు రకాల గుండె జబ్బులకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే ట్యావి విధానం ద్వారా చికిత్స అందించే అవకాశం ఉందన్నారు. సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అంజియోగ్రామ్, స్టెంటింగ్,బ వాల్వ్ రీప్లేస్‌మెంట్, బైపాస్ సర్జరీ వంటి చికిత్సల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రాంత ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ప్రతి మంగళవారం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గురురాజ్ ప్రమోద్ కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీధర్ రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి
- ఎడ్యుకేషనల్ హబ్‌గా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు





పటాన్చెరు, సెప్టెంబర్ 23 (సింగిడి): నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఒక విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర అభినందనీయమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ.. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ.. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముందుంటారని కితాబుని ఇచ్చారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రోత్సాహకాలు అందించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. మినీ ఇండియాగా పేరుం దిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠ శాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబా లకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. గురువులకు పాదాభివందనం పేరుతో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమానికి మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే జిఎంఆర్.. స్వయంగా 26వేల రూపాయల నగదు బహుమతి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్ కాలనీలో కేహెచ్‌వై యువసేన ఘనత



- 5 వేల మందికి మహా అన్నదానం చేసిన బిఆర్ఎస్ యువనేత కోటి హర్ష

రామచంద్రపురం, సెప్టెంబర్ 23 (సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో కేహెచ్‌వై యువసేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కాలనీలో భారీ ఎత్తున 'మహా అన్నదాన కార్యక్రమం' నిర్వహించారు. తెల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు కోటి హర్ష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 4,500 నుంచి 5,000 మంది భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు కోటి హర్ష మాట్లాడుతూ.. గణనాథుని కృపాకటాక్షాలతో కాలనీలో 8వ ఏడాది కూడా వేడుకలు ఇంత ఘనంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆశీస్సులు, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సహకారంతోనే ఇలాంటి ఎన్నో ప్రజాహిత, సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేయగలుగుతున్నామని తెలిపారు. యువతకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ప్రతి ఏటా ఈ ఉత్సవాల నిర్వహణలో తనతో పాటు అడుగులు వేస్తూ, అహర్నిశలు శ్రమిస్తున్న కేహెచ్‌వై యువసేన సభ్యులకు, మిత్రులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు తెల్లాపూర్ డివిజన్ ప్రజలతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరిపై నిండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కేహెచ్‌వై యువసేన ప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం



సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 23 (సింగిడి): జిల్లా పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండల శాఖ టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం 2026 -2028 సర్వసభ్య సమావేశం యుపిఎస్ ధర్మారం పాఠశాల యందు జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా ర్యాకశీ మల్లేశం, ఎన్నికల పరిశీలకులుగా ఎండి జమీర్ మోహయుద్దిన్, హాజరై వారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మద్దికుంట బాలకృష్ణ యంపిపిఎస్ భూంపల్లి, ప్రధాన కార్యదర్శిగా బుట్టి భరత్ తేజ యంపిపిఎస్ ఎనగుర్తి,జిల్లా కౌన్సిలర్లుగా పెరుమాండ్ల శ్రీనివాస్, భాగ్యవతి ,సిహెచ్ నాగరాజు ,జి నరేష్,ఉపాధ్యక్షులుగా మాడుగుల శ్రీనివాస్,సంతోష కే వెంకటేశం జి వెంకటరాజం,కార్యదర్శులుగా ఎస్ జనార్ధన్ , పరశురాములు , భాగ్యలక్ష్మి , బి నర్సింలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం ఉద్యమిస్తు, ఉపాధ్యాయ విద్యారంగ సామాజిక సమస్యల కోసం అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తూ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం చేపడుతున్న సంస్థ టిపిటిఎఫ్ ఇలాంటి గొప్ప చరిత్ర గల సంస్థలో మేము భాగస్వాములు అయినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ హక్కుల కోసం కృషి చేస్తూ సంఘటితంగా పోరాడుతామన్నారు.

చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ బాధితులకు పరిహారం అందజేత



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సింగిడి): జిల్లా పరిధిలోని తాండూరు మండలం సంగం కాలనీ గ్రామంలో గత 13ఏళ్లుగా చెట్టినాడ్ సిమెంట్‌కంపెనీ నిర్మించినరైల్వేట్రాక్ లోపాల వల్ల వర్షాకాలంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఇళ్లల్లోకి భారీగా వరద నీరు చేరుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ దీర్ఘకాలిక సమస్యపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ, తాండూరు మండల ఇన్‌చార్జ్ అనిల్ మాదిగ, నాయకుడు వెంకట్ మాదిగ గ్రామీణులతో కలిసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. బాధితుల బాధలను ఆలకించిన మంద కృష్ణ మాదిగ తక్షణమే స్పందించి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి, సంగం కాలనీ వాసులకు న్యాయం జరిగేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. మంద కృష్ణమాదిగ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ జనరల్ మేనేజర్ (జీఎం)తో మాట్లాడి పరిహారం అందించాల్సిందిగా సూచించారు. దీంతో యాజమాన్యం వెంటనే స్పందించి పరిహారం చెక్కులను సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఈ నెల 21న గ్రామానికి చెందిన దాదాపు 57 మంది వరద బాధితులకు నష్టపరిహారాన్ని అందించారు. 13 ఏళ్ల నాటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపి తమకు నష్టపరిహారం అందేలా కృషి చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లికార్జున్ మాదిగ, అనిల్ మాదిగ తదితరులకు సంగం కాలనీ గ్రామస్థుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్





వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (సింగిడి): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధలు, అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు నిత్య పూజలు, నైవేద్యాలు అందుకున్న బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడికి సాగనంపేందుకు భక్తజనం ఘనంగా ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ పట్టణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శోభయాత్ర నేప థ్యంలో భక్తిపారవశ్యంలో పట్టణం హోరెత్తింది. వికారాబాద్ పట్టణంతో పాటు, ప్రధాన వీధుల్లోని గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, మహామంగళహారతి అనంతరం స్వామివారిని శోభాయాత్రగా తరలించారు. ఈ సందర్భంగా ఊరేగింపుల్లో యువత డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు పలు చోట్ల అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసులు, స్థానిక యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. చెరువులు, కృత్రిమ జలాశయాల (బేబీ పాండ్స్) వద్ద క్రేన్లను అందుబాటులో ఉంచి, రెస్క్యూ టీమ్‌లు మరియు ఈతగాళ్లను ముందస్తుగా సిద్ధం చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరా లతో నిఘా ఉంచడంతో పాటు ట్రాఫిక్ మళ్లిం పులు చేపట్టారు. జై బోలో గణేష్ మహారాజ్ కి జై' అనే జయజయధ్వనుల మధ్య స్వామివారి విగ్రహాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ తరుణంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ వికారాబాద్ లో మాట్లాడుతూ భక్తులందరిని ఒక్క తాటిపై నడిపించే అరుదైన శుభాకార్యం వినాయక చతుర్థి వేడుకలని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలందరూ శుభిక్షంగా ఉండాలని వేడుకున్నానని అన్నారు. ఈ పండగను భక్తి భావంతో పాటు సామాజిక స్పృహతో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. భక్తితో వినాయక మండపాలను ఆకర్షనీ యంగా అలకరించడంతో మండ పాలు కనువిందు చేశాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినం దించా రు. ఈ ఉత్సవాల్లో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, మాజీ ఛైర్పర్సన్ రమేష్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, అదే విధంగా పరిగి, తాండూర్, కొడంగల్ పట్టణాలాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు తదితరులు వినాయక నిమజ్జనం మహోత్సవంలో పాల్గొని భక్తిని చాటారు.

ఈసీఈలో కల్లకుంట సునీలకు పీహెచ్.డీ.



పటాన్చెరు, సెప్టెంబర్ 23 (సింగిడి): గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థిని కల్లకుంట సునీల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సెంట్రాలిటీ కొలతలపై దృష్టి సారించి, గ్రాఫ్ థియరీ టెక్నిక్ లను ఉపయోగించి కీలక నోడ్ గుర్తింపు ద్వారా వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల ఆప్టిమైజేషన్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఈఈసీఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎ.శ్రీనివాస్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అంతర్ విభాగ పరిశోధన, వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల శక్తి సామర్థ్యం, విశ్వసనీయత, స్థితిస్థాపకత, డేటా ప్రసార సామర్థ్యాలను మెరుగుపరచడానికి గ్రాఫ్ థియరీ, గణాంకాలు, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లను ఏకీకృతం చేస్తుందని వివరించారు. ఈ పరిశోధనకు పర్యావరణ పర్యవేక్షణ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పారిశ్రామిక ఆటో మేషన్, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ, రక్షణ నిఘా వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నారు. తన డాక్టరేట్ ప్రస్థానంలో, డాక్టర్ సునీల పది పరిశోధనా పత్రాలను ప్రచురించడమే గాక, ఐఐటీ హైదరాబాదు, బిట్స్ పిలానీ, హైదరాబాదు ప్రాంగణాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధనను సమర్పించారు. డాక్టర్ సునీల సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం నాయకత్వంతో పాటు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె పరిశోధన, వృత్తిపరమైన ప్రయత్నాలలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

- అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి న్యాయం చేయాలి
- జిల్లా కలెక్టర్‌కు టీజేఏ నాయకుల వినతి



సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23 (సింగిడి): సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) నాయకులు కోరారు. ఈ మేరకు టీజేఏ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ సార్, మరియు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన టీజేఏ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి: సిద్దిక్ అహ్మద్

టీజేఏ జిల్లా అధ్యక్షులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మహ్మద్ సిద్దిక్ అహ్మద్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతల్లో భాగంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలు జర్నలిస్టుల ద్వారా వెలుగులోకి వచ్చి పరిష్కారానికి నోచుకుంటున్నాయని తెలిపారు. అయితే జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, నివాస సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఇండ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి: ఖలీల్ సాబ్

టీజేఏ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్ సాబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిశీలించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే అంశంపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలను చేపట్టడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు భరోసా కల్పించాలి. అనంతరం టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరంపల్లి అశోక్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను దశలవారీగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాల సమస్య జర్నలిస్టుల కుటుంబాలకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముజహిద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహిపాల్ రెడ్డి, ఎం. అశోక్ బాబు, కార్యవర్గ సభ్యులు ఆహేద్ పటేల్, ఎం. చంద్రారెడ్డి, రామకృష్ణ, కాలీలుద్దీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంక్షేమ సంఘానికి సంపూర్ణ మద్దతు ఉంటుంది

ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (సింగిడి): కుత్బుల్లాపూర్ డివిజన్ ఇంద్ర సింగ్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘానికి సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మన్నే వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ కుమార్ యాదవ్, కోశాధికారి పి.వెంకటేష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు మన్నే సత్తయ్య, గోపాల్ గౌడ్, సంపత్, ప్రభుదాస్, కాలనీ వాసులు పద్మా, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారం అందుకున్న జెడి నాగేంద్ర

17 సార్లు రక్తదానం, మూడు పర్యాయాలు ప్లేట్లెట్స్ డొనేట్ చేసిన దాత



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త రక్తదాత జెడి నాగేంద్రకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. సమాజ సేవలో భాగంగా నిరంతరం రక్తదానం చేస్తూ పలువురు ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహకారం అందిస్తున్న జెడి నాగేంద్ర అధిక సార్లు రక్తదానం చేసినందుకు గాను భారత రక్త దాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ రక్తదాత సేవ పురస్కారం 2026ను ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పిఏస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కార కార్యక్రమంలో జెడి నాగేంద్ర కు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరల్డ్ బుక్ రికార్డు ఆఫ్ బ్లడ

ఎడిటోరియల్

Editorial

ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

మోదీ ఓటమి ఎరుగని ధీరుడా?

ప్రజా నిరసన తుఫానులో భగ్నమైన కమలనాథుల అజేయ కోటలు!

నరేంద్ర మోదీ రాజకీయం అంటేనే ఓటమెరుగని అజేయ ఆధిపత్యం, ఉత్తరాది గుండెకాయలో చెక్కుచెదరని అధికార పక్ష కోటలు అనే అభిప్రాయం గత దశాబ్ద కాలంగా భారత రాజకీయాల్లో బలంగా పాతుకుపోయింది. కానీ, ఇటీవల వెలువడిన బీహార్‌లోని బాంకీపూర్, మధ్యప్రదేశ్‌లోని దాటియా అసెంబ్లీ నియోజకవర్గాల ఉపఎన్నికల ఫలితాలు ఆ రాజకీయ రథచక్రాల వేగానికి అత్యంత గట్టి బ్రేకులు వేశాయి. సోమవారం అధికారికంగా వెలువడిన ఈ ఎన్నికల తీర్పు కేవలం రెండు అసెంబ్లీ స్థానాల గెలుపోటములకు మాత్రమే పరిమితమైన సాధారణ అంశం కానే కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తిగత బ్రాండ్ ఇమేజ్‌పై, అలాగే దశాబ్దాలుగా అధికార పార్టీ నిర్మించుకుంటూ వచ్చిన సంస్థాగత బలమైన ఆధిపత్యంపై క్షేత్రస్థాయి ప్రజల్లో రూపుదిద్దుకుంటున్న తీవ్ర అసంతృప్తికి, నిరసనకు స్పష్టమైన నిదర్శనం. సొంత పాలనలో ఉన్న రాష్ట్రాల్లో, పార్టీకి అత్యంత సురక్షితమైనవిగా భావించే సొంత కోటల్లోనే ఎదురైన ఈ ఘోర పరాభవం కమలనాథుల అధిష్టానానికి ఒక భయంకరమైన స్వప్నంలా మారింది. 1995 నుంచి వరుసగా విజయం సాధిస్తూ, చివరికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కుటుంబానికి అత్యంత బలీయమైన పట్టున్న బాంకీపూర్ వంటి పక్కా పట్టణ కోటలో జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ చేతిలో అధికార పక్షం ఘోరంగా ఓడిపోవడం సామాన్యమైన విషయమేమీ కాదు. అక్కడ 19,324 ఓట్ల భారీ మెజారిటీతో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం, మరోవైపు మధ్యప్రదేశ్ లోని దాటియా స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ నెగ్గడం గమనిస్తే.. కమలనాథులకు ఏమాత్రం తిరుగులేదనుకున్న ఓటర్ల మనోభావాలలో ఎంతటి గుణాత్మకమైన మార్పు వచ్చిందో స్పష్టంగా అర్థమవుతోంది.



గత దశాబ్ద కాలంగా ప్రచార సాధనాలు, అధికార పక్ష నాయకులు కలసి ఎంతో కష్టపడి నిర్మించిన 'అజేయమైన నాయకుడు' అనే ప్రధాని మోదీ ఇమేజ్‌ను ఢిల్లీ కేంద్రంగా సాగిన యువజన నిరసనలు, వీధి పోరాటాలు క్షేత్రస్థాయిలో తీవ్రంగా దెబ్బతీశాయి. ఒకప్పుడు ప్రజల్లో ప్రధాని మోదీ పట్ల ఉన్న గౌరవ భావం స్థానంలో నేడు తీవ్రమైన విమర్శలు, పరిహాసాలు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణల సంస్థ బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం అధికార పార్టీ సాధించే మొత్తం ఓటు షేర్‌లో మోదీ వ్యక్తిగత ప్రజాదరణ వాటానే దాదాపు 40 శాతం వరకు ఉంటుంది. మరి అలాంటి అత్యంత కీలకమైన నాయకుడి వ్యక్తిగత బ్రాండ్ ఇమేజ్ క్రమంగా మసకబారడం, ప్రచారంలో వాడుకునే 56 ఇంచుల నాయకుడి ప్రతిష్ఠపై క్షేత్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతుండటం అనేది రాబోయే రోజుల్లో అధికార పార్టీ భవిష్యత్తు ప్రచార వ్యూహాలకు తీవ్రమైన గొడ్డలిపెట్టు లాంటిదే అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫలితాల వెనుక కేవలం భావోద్వేగ లేదా ముందస్తు సైద్ధాంతిక విజ్ఞప్తుల కంటే ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న భౌతిక, ప్రాథమిక సమస్యలే అత్యంత కీలక పాత్ర పోషించాయి. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, విద్యా వ్యవస్థలో తీవ్రమైన లోపాలు, పదేపదే జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, తమ హక్కుల కోసం నిరసన తెలుపుతున్న విద్యావంతులైన విద్యార్థులపై ప్రభుత్వం ప్రయోగిస్తున్న తీవ్ర పోలీసు అణచివేత వంటి అంశాలు సామాన్య ప్రజల్లో మోదీ సర్కారుపై ఉన్న ఆగ్రహానికి తీవ్రంగా ఆజ్యం పోశాయి. బాంకీపూర్ ఏమీ వెనుకబడిన గ్రామీణ ప్రాంతం కాదు, అది పాట్నా నగర పరిధిలోని విద్యావంతులు, ఎగువ మధ్యతరగతి, అగ్రకులాల జనాభా ఎక్కువగా ఉండే పట్టణ నియోజకవర్గం. ఇన్నాళ్లూ అధికార పక్షానికి అత్యంత సానుకూలమైన అండగా ఉండే ఇలాంటి వర్గాలు కూడా ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలను పూర్తిగా తిరస్కరించి, ప్రజా సమస్యల ఆధారంగానే తీర్పు ఇచ్చాయని ఈ ఓటమి స్పష్టంగా రుజువు చేసింది.

అన్నింటికంటే ముఖ్యంగా, మోదీకి వ్యతిరేకంగా ఓటర్లందరూ ఒకే సమర్థుడైన అభ్యర్థి వెనుక ఏకమవుతున్నారనే సరికొత్త రాజకీయాన్ని ఈ ఫలితాలు చాటిచెప్పాయి. ఇప్పటివరకు ప్రతిపక్షాల మధ్య ఉండే అంతర్గత విభేదాలు, ఇతర పార్టీల పోటీల వల్ల అధికార పార్టీ వ్యతిరేక ఓట్లు చీలిపోయి అంతిమంగా అధికార పక్షం లబ్ధి పొందేది. కానీ బాంకీపూర్, దాటియా ఫలితాలు అందించిన పాఠాలు పూర్తిగా వేరుగా ఉన్నాయి. ప్రజలు తమ పాత రాజకీయ అనుబంధాల కంటే అధికార పక్షాన్ని ఓడించగల బలమైన ప్రత్యామ్నాయ అభ్యర్థికే ఓటేస్తున్నారని స్పష్టమవుతోంది. ఇది భవిష్యత్తులో రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ లాంటి ప్రతిపక్ష శక్తులు ఏకమై పోరాడటానికి, నియోజకవర్గ స్థాయిలో వ్యూహాత్మకంగా అధికార పక్షాన్ని దెబ్బతీయడానికి ఒక పెద్ద ఊపును, మార్గాన్ని ఇస్తుంది.

అంతేకాకుండా, ఒక బలమైన నాయకుడి రాజకీయాధిపత్యం బలహీనపడే కొద్దీ ప్రజాస్వామ్య వ్యవస్థల్లో గుణాత్మక మార్పులు రావడం నైజం. ప్రధాని రాజకీయ ఇమేజ్ దెబ్బతింటే, ఇన్నాళ్లూ ప్రభుత్వ ఒత్తిడికి లోనైన వార్తా సాధనాలు, న్యాయస్థానాలు వంటి రాజ్యాంగ వ్యవస్థలు కూడా పునరుజ్జీవనం పొందేందుకు నూతన స్థలం ఏర్పడుతుంది. అధికార పార్టీపై తీవ్రస్థాయిలో నిష్పాక్షికమైన నివేదికలు, క్రియాశీలక న్యాయ సమీక్షలు పెరిగే కొద్దీ ప్రభుత్వానికి మునుపటి లాంటి కవచాలు కరువవుతాయి. కనుక, ఈ ఉపఎన్నిక ఫలితాలను కేవలం రెండు నియోజకవర్గాల సాధారణ ఓటమిగా భావిస్తే కమలనాథులకు ముమ్ముందు మరిన్ని భయంకరమైన రోజులు తప్పవు. కేవలం భావజాల ప్రచారాల కంటే ప్రజా సమస్యలే ముఖ్యమని భావిస్తున్న ఓటర్ల మనోభావాలలో వచ్చిన మార్పును అంగీకరించి, తీరు మార్చుకోకపోతే అధికార పార్టీ తన సొంత గడ్డపైనే మరింత ప్రజాదరణను కోల్పోక తప్పదు.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

సాగు 'బాట'.. రైతుకు 'భరోసా'!



సకాలంలో పామాయిల్ మొక్కలు అందించాలి

అధికారులకు మంత్రి తుమ్మల

నాగేశ్వరరావు కీలక ఆదేశాలు

ఆయిల్ ఫెడ్ ప్రత్యేక అధికారితో మంత్రి సమీక్ష

దమ్మపేట,(సింగిడి): తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ (ఆయిల్ పామ్) సాగు విస్తీర్ణం గణనీ యంగా పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా సకాలంలో మొక్కలను అందిం చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని వారి నివాసం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.

లక్ష్యానికి అనుగుణంగా అడుగులు..

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందుకు తగ్గట్టుగానే రైతులు కూడా భారీగా ముందుకు వస్తున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా రైతులకు నాణ్యమైన మొక్కలను సకాలంలో పంపిణీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆయిల్ ఫెడ్ పరిధిలోని ప్రభుత్వ నర్సరీలలో ఒకవేళ మొక్కల కొరత ఉంటే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రైవేట్ నర్సరీల నుంచి నాణ్యమైన పామాయిల్ మొక్కలను సేకరించి రైతులకు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. సాగు విస్తీర్ణం పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని, మొక్కల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగడానికి వీల్లేదని నిరూపించారు. లాభదాయకమైన పామాయిల్ సాగుతో రైతుల ఆర్థిక స్థితిగతులను మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్



వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్యశాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమింగ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్.ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్.

వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగుతోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహుమతిని పొందారు.

సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్రవేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజైములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హోవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు.


స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొనసాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు.

మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్సలు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధానంతరం బ్యాక్టీరియాపై పరిశోధనలు చేయసాగాడు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొరపాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించాయి. అంటే ఆ బూజులో సూక్ష్మజీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసుకున్నారు.

దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధనలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్టగా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్సరాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది.

ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు:

ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్నప్పుడు, ప్రపంచం లోని మొట్టమొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవాత్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా



అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటున్నాను.

1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది. రికార్డుల ప్రకారం, 1943 మొదటి ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలగిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928)' ముఖ్యమైనవి. 1945లో వైద్యశాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హొవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్రవేత్తలకు కూడా ఇచ్చారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్
- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేత

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (సింగిడి) : తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని పూజించి బుధవారం పట్టణంలోని నాయిని చెరువు లో నిమజ్జనం చేయడానికి మున్సిపల్ అధికారులు పాలకవర్గం భారీ ఏర్పాట్లు చేయగా ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రత్యేక అలంకరణలతో తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజించాలని అంతే ఘనంగా నిమజ్జనం చేయడానికి చెరువు వద్దకు రావడం జరుగుతుందని ఇక్కడ మున్సిపల్ అధికారులు పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ బాబు ఆదేశాల మేరకు నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని ఏర్పాట్లలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు ఉన్నప్పటికీ జాగ్రత్త వహిస్తూ నిమజ్జనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవి కౌన్సిలర్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా కరీంనగర్



- గణేష్ నిమజ్జనంలో హిందూ భక్తులకు ఉచితంగా తాగునీరు, లస్సీ, బాదం పాలు, గులాబీ నీరు పంపిణీ

కరీంనగర్, సెప్టెంబర్ 23(సింగిడి): హిందూ, ముస్లిం సోదరభావానికి ప్రతీకగా కరీంనగర్‌లో మరోసారి మతసామరస్యాన్ని చాటే కార్యక్రమం జరిగింది. గణేష్ నిమజ్జనం సందర్భంగా జమ్‌జమ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తన సొంత ఖర్చుతో రాజీవ్ చౌక్‌లో ఉచిత పానీయాల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి తరలివెళ్లే భక్తుల కోసం మినరల్ వాటర్, లస్సీ, మజ్జిగ, బాదం పాలు, గులాబీ నీరు, రూహ్‌అఫ్జా తదితరాలను ఉచితంగా అందించారు. సుమారు 30 వేల మందికి సరిపడా పానీయాలను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2005 నుంచి జమ్‌జమ్ సంక్షేమ సంఘం ద్వారా మతసామరస్యం, మానవత్వాన్ని చాటే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా హిందూ భక్తులకు ఉచితంగా పానీయాలు అందించడం సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్‌లో కొనసాగుతున్న గంగా, జమున తెహజీబ్ సంప్రదాయానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత బలం చేకూరుస్తాయని వారు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలకు గులాం అహ్మద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, విజయ్ కుమార్, వాసాల సతీష్, ఎస్‌బీఐ అనిల్ కుమార్, సీఐలు రాంచంద్రరావు, తిరుమల్, సృజన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్‌బీ ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాలకు పటిష్ట చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



మానకొండూర్, సెప్టెంబర్23 (సింగిడి): వినాయక నిమజ్జనం సజావుగా సాగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వపరంగా అన్ని పటిష్టమైన చర్యలు తీసుకున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్న వినాయక నిమజ్జనాలతో పాటు, ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిమజ్జనోత్సవాలకు కూడా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిమజ్జనోత్సవాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి కూడా ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందని, మండపాలకు ఉచిత విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. భక్తులు నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా సహకరించాలని కోరారు.

కరీంనగర్‌లో వినాయక నిమజ్జనానికి పకడ్బందీ భద్రత

శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

సీపీ గౌస్ ఆలం



కరీంనగర్, సెప్టెంబర్23(సింగిడి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 2,400 వినాయక విగ్రహాలు, కరీంనగర్ నగర పరిధిలో దాదాపు 1,000 విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. మానకొండూర్, కొత్తపల్లి చెరువు, చింతకుంట కాలువల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలంకరణ, భారీ క్రేన్లు, ఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందాల పడవలను అందుబాటులో ఉంచారు. గాంధీచౌక్, టవర్ సర్కిల్, కమాన్ సర్కిల్ తదితర ప్రధాన మార్గాల్లో శోభాయాత్ర కొనసాగనుండటంతో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, గస్తీ, ప్రత్యేక బలగాలను మోహరించారు. నిమజ్జన విధుల్లో సుమారు 850 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. రద్దీ ప్రాంతాల్లో దొంగతనాల నివారణకు నేర నియంత్రణ బృందాలు, మహిళల భద్రతకు ప్రత్యేక మహిళా బృందాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మానకొండూర్ జాతీయ రహదారి, కొత్తపల్లి మార్గాల్లో భారీ వాహనాలను దారి మళ్లించారు. వెలిచాల కూడలి వద్ద కూడా వాహనాల మళ్లింపు అమలులో ఉంటుంది. వివిధ శాఖల సమన్వయంతో మున్సిపల్ కార్యాలయంలో సంయుక్త నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జనోత్సవంలో ఉద్రేకపూరిత, అభ్యంతరకర పాటలు, అధిక శబ్దంతో కూడిన డీజేలు వినియోగించవద్దని ఉత్సవ నిర్వాహకులకు సీపీ సూచించారు. భక్తులు పోలీసులకు సహకరించి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని కోరారు.



ప్రశాంతంగా కొనసాగుతున్న వినాయకుడి నిమజ్జనం





- నాయిని చెరువుపై నిమజ్జనానికి సర్వం సిద్ధం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ హరిప్రసాద్

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (సింగిడి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వాహకులు బుధవారం సాయంత్రం స్వామివారిని నిమజ్జనానికి పట్టణంలోని నాయిని చెరువు కు తరలించి నిమజ్జనం చేశారు. గత నాలుగు రోజుల నుండి మున్సిపల్ పాలకవర్గం కమిషనర్ ఆదేశాలతో నాయిని చెరువు వద్ద నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వం సిద్ధం చేశారు. బుధవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో మొదటి విగ్రహాన్ని అడిషనల్ కలెక్టర్ హరిప్రసాద్ హుజురాబాద్ ఆర్డిఓ జల కుమారి మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ పట్టణ సిఐ రామకృష్ణగౌడ్‌తమ చేతుల మీదుగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ ప్రజలు వీలైనంత త్వరగా వినాయక నిమజ్జనం జరిపించుకోవాలని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన సూచనతో వీలైనంత త్వరగా నిమజ్జనం జరుపుకోవాలని నిర్వాహకులను కోరారు. ఒకవైపు వర్షం మరోవైపు నిమజ్జనం జరుగుతుండగా వర్షంలో తడుస్తూ అధికారులు సైతం సంతోషంతో స్వామివారి నిమజ్జనాన్ని ప్రారంభించారు. గత రెండు రోజులుగా వర్షాలు లేక నిమజ్జనం చేయడం ఎలా అని ఆలోచిస్తున్న సమయంలో బుధవారం సాయంత్రం నుండి వర్షం ప్రారంభం కావడంతో పట్టణ ప్రజలతో పాటు అధికారులు సైతం సంతోషం వ్యక్తం చేశారు. నాలుగున్నరకు మొదలైన నిమజ్జన కార్యక్రమం రాత్రి 12 గంటల వరకు పూర్తి కావచ్చునని అధికారులు అంచనా వేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని మండప నిర్వాహకులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆదేశాల మేరకు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ మట్టి గణపతికి ఘన వీడ్కోలు

వేద మంత్రోచ్చారణల నడుమ ముగింపు పూజలు

మహిళా ఉద్యోగుల కోలాటాలతో సాగిన శోభాయాత్ర



కరీంనగర్, సెప్టెంబర్23(సింగిడి): కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు బుధవారం నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి. ఉద్యోగులు, పాలకవర్గ సభ్యుల పూజలు, అభిషేకాలు, నైవేద్యాలు అందుకున్న మట్టి గణపతికి వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా వీడ్కోలు పలికారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు కలిసి గణనాథుడికి చివరి పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని శోభాయాత్రగా తరలించారు. మహిళా ఉద్యోగులు కోలాటాలు, నృత్యాలతో పాల్గొనగా, డప్పు చప్పుళ్లు, గణపతి నామస్మరణలతో శోభాయాత్ర సందడిగా సాగింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి, నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 15 వేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నగర పరిధిలోని సుమారు వెయ్యి విగ్రహాలు, కమిషనరేట్ పరిధిలోని 3,100 విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కొత్తపల్లి, మానకొండూర్ చెరువులు, చింతకుంట కాలువ, బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్ ప్రాంతాల్లో మొత్తం ఆరు నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జన కేంద్రాల్లో 11 క్రేన్లు, గజ ఈతగాళ్లు, పారిశుధ్యసిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు విద్యుత్ వెలుగులు, సీసీ కెమెరాల వంటి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధాన శోభాయాత్ర మార్గాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో 850 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించినట్లు మేయర్ తెలిపారు. ఒగ్గుడోలు, బ్యాండ్ మేళాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో శోభాయాత్రలు వైభవంగా సాగాయని పేర్కొన్నారు. వినాయక నవరాత్రి, నిమజ్జనోత్సవాల విజయవంతానికి సహకరించిన నగర ప్రజలు, ఉత్సవ కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, మండపాల నిర్వాహకులకు నగరపాలక సంస్థ తరఫున మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కవ్వంపల్లి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు

పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే మేడిపల్లి



మానకొండూర్, సెప్టెంబర్23(సింగిడి): నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందారు. నృత్యాలు నినాదాలతో శోభాయాత్ర.పూజా కార్యక్రమం, అనంతరం గణేశ్ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో నిమజ్జనం కోసం మానకొండూర్ ట్యాంక్‌బండ్‌కు తరలించారు. క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వినాయకుడి చిత్రంతో ప్రత్యేకంగా ముద్రించిన టీషర్టులు, కండువాలు ధరించి ఉత్సాహంగా నృత్యాలు చేశారు. లడ్డు వేలం పాటలో పాల రూ. 22,100కు గణేష్ లడ్డూను తుమ్మనపల్లి శ్రీనివాసరావు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ శ్రీనివాసరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, ఒగ్గు దామోదర్, ముద్దసాని శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు గట్టు తిరుపతి, పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, తిరుమల్ మామిడి అనిల్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, బండి మల్లేషం, కనకం రాజు, పోలు రాము, లక్ష్మణ్, పోతుగంటి శ్రీనివాస్, కొమ్మెర రవీందర్ రెడ్డి, కట్కం చెప్యాల శ్రీనివాసగౌడ్, శానగొండ శ్రావణ్, అంజిరెడ్డి, అయితం మహేశ్‌తో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

పద్మశాలి కులస్తుల ఐక్యత అభినందనీయం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఆరకాల వీరేశలింగం

ఏకగ్రీవానికి సహకరించిన ఎన్ఎం రమేష్



జమ్మికుంట, సెప్టెంబర్ 23 (సింగిడి) : జమ్మికుంట పట్టణ పద్మశాలి సేవా సమితి పద్మశాలి కుల సంఘం ఎన్నికల్లో బరిలో ఉన్న అరకాల వీరేశలింగం ఎన్ ఎం రమేష్ ల మధ్య ఉన్న పోటీ నుండి రమేష్ స్వచ్ఛందంగా ఎన్నికల బరిలో నుండి తప్పుకోగా పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు అరకాల వీరేశలింగం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి సంఘం ఎన్నికల బరిలో ఇద్దరు వ్యక్తులు బరిలో ఉండగా పద్మశాలి కుల బంధువులు ఒకరికి ఒకరు సమన్వయంతో వారి ఐకమత్యాన్ని చాటుకుంటూ ఎన్నికను ఏకగ్రీవం చేయడానికి కృషిచేసి అరకాల వీరేశలింగము ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ వారిని అభినందించారు. ఐకమత్యంతో ముందుకు వెళ్తే ఏదైనా సాధ్యమని మరోసారి పద్మశాలి కులస్తులు దానిని గుర్తించి ఎన్నిక లేకుండా సంఘం నాయకుడిని ఎన్నుకోవడం అభినందనీయమని భవిష్యత్తులో వారికి అండగా ఉంటూ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తానని ప్రశాంత్ కుమార్ తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వీరిశలింగంకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. పద్మశాలి కులస్తులతో తనకు విడదీయాలని అనుబంధం ఉందని తాను గతంలో రెండు సార్లు కౌన్సిలర్గా పోటీ చేస్తే వారి సహాయ సహకారాల తో తన గెలుపుకు కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘం ఎన్నికల్లో పోటీ లేకుండా వీరేశలింగం గెలుపుకు సహకరించిన రమేష్‌ను చైర్మన్ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందించారు. రమేష్ స్వచ్ఛందంగా ఎన్నికల భరి నుండి తప్పుకుంటున్నట్లు ఎన్నికల అధికారులకు లేఖ సమర్పించడం తో పాటు అ–రకాల వీరేశలింగం ఎన్నికకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఇదే ఐకమత్యంతో పద్మశాలి కులస్తులందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దిడ్డి రాము కంటెస్టెడ్ అభ్యర్థి రమేష్ కొండా శ్రీధర్ రమేష్ తోపాటు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా గణేష్ నిమజ్జనం

- మట్టి గణపతి లను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి
- ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్



జమ్మికుంట, సెప్టెంబర్ 23 (సింగిడి) : గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయం ఆవరణలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడిని గత తొమ్మిది రోజులుగా వివిధ రకాలుగా స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు బుధవారం నిమజ్జనాన్ని కూడా అంతే పవిత్రంగా నిమజ్జనం చేశారు. ఎక్కడైతే స్వామివారిని ప్రతిష్టించి పూజలు చేశారు అదే చోట వినాయకుడి విగ్రహంపై షవర్స్ ఏర్పాటు చేసి అక్కడే నిమజ్జనం చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి పవిత్రంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని ఉత్సవాల అనంతరం సైతం అంతే పవిత్రంగా స్వామివారిని నిమజ్జనం చేయాలని సంకల్పించి వాటర్ ట్యాంకర్ ద్వారా ఏర్పాటు చేసి మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పిఓపి విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణానికి ఇబ్బందులు లేకుండా ఇలాంటి మాత్రమే కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నగరానికి రూ.840 కోట్ల మూడు ప్రాజెక్టులకు ఆమోదం

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్



కరీంనగర్, సెప్టెంబర్23(సింగిడి): అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో రూ. 840 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు కీలక ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. హైదరాబాద్ లోని మున్సిపల్ పరిపాలన కార్యాలయం నుంచి రాష్ట్ర స్థాయి మార్గదర్శక కమిటీ సమావేశం ఆన్‌లైన్ విధానంలో జరిగింది. కమిటీ చైర్మన్, డీటీసీపీ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్ ఆయాజ్, పర్యవేక్షణ ఇంజనీర్ సంపత్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ దేవేందర్ రెడ్డి, సహాయ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. నగరాన్ని ఆదర్శ నగరంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించిన మూడు ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ పత్రాలు, నమూనాలు, సాంకేతిక ప్రతిపాద నలను కమిటీ పరిశీలించింది. ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన కమిటీ, తదుపరి చర్యలపై అధికారు లకు మార్గదర్శకాలు, సూచనలు చేసింది. ప్రాజెక్టుల పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయా లని కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి సూచించారు. టెండర్ల ప్రక్రియ పూర్త యిన వెంటనే క్షేత్రస్థాయి పనులు ప్రారంభించి, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులను ప్రజలకు అందుబాటు లోకి తీసుకు రావాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నేతృత్వంలోని అధికారుల బృందానికి సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో టీజీఈజేఏసీ చర్చలు విఫలం

చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్23(సింగిడి): ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ప్రతిపాదించిన నాలుగు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూతో సచివాలయంలో జరిగిన చర్చలు స్పష్టమైన నిర్ణయం లేకుండానే ముగిశాయని టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు తెలిపారు. దసరాకు ఒక కరువు భత్యం (డీఏ), ఉగాదికి మరో డీఏ ఇచ్చే అంశాన్ని మంత్రివర్గానికి ప్రతిపాదిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపినట్లు వారు పేర్కొన్నారు. పెండింగ్ బిల్లుల విషయంలో నెలకు రూ. 2,000 కోట్ల చొప్పున చెల్లించాలని కోరగా, ప్రస్తుతం చెల్లిస్తున్న సుమారు రూ. 1,000 కోట్ల మేరకే చెల్లింపులు చేయగలమని ప్రభుత్వం తెలిపిందన్నారు. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను ఒకటి, రెండు నెలల్లో తెప్పించే అవకా శం ఉందని, అనంతరం నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం తెలిపిందని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానం (సీపీఎస్)పై కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ, కమిటీ ఏర్పాటుకు లేదా నివేదికకు ఎలాంటి కాలపరిమితి వెల్లడించలేదన్నారు. 2004 సెప్టెంబర్ 1 నాటికి నియమి తులైన ఉద్యోగుల విషయంలోనూ స్పష్టత రాలేదని తెలిపారు. తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు రేపు అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో రాష్ట్రస్థాయి అత్యవసర విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

గణేశుడి శాపం కౌశిక్‌కి తగిలింది

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (సింగిడి): గణేశుడి శాపం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి, బీఆర్ఎస్ నాయకులకి తగిలిందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జి ప్రణవ్ వొడితల విమర్శించారు.హుజురాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షం కురవడం పట్ల ఆయన బుధవారం హర్షం వ్యక్తం చేశారు. భారీ వర్షం కురవడంతోఆనందంతో పల్లెలు,పట్టణాలు పరవశిస్తున్నాయని పేర్కొన్నారు. ఎల్ ని నో పరిస్థితి నుండి జోరు వానతో వినాయకుని నిమజ్జనానికి నీటితో గంగమ్మ స్వాగతం పలుకుతుంటే.. తీన్మార్ స్టెప్పులతో యువత ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు.నిమజ్జన సమయంలో,నిమజ్జనానికి తరలిస్తున్న క్రమంలో కరెంట్ స్తంభాలు విషయంలో జాగ్రత్తలు పాటించాలని యువతను,నిర్వాహకులను ప్రణవ్ కోరారు.వర్షాలపై తన ఆనందాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని తొలి పూజలు అందుకునే భగవంతుడు లంబోదరుడిని వేడుకున్నట్టు తెలిపారు.

మొదటి గణపతిని నిమజ్జనం చేసిన మున్సిపల్ చైర్పర్సన్

గణపతి నవరాత్రి దినోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య నిమజ్జనాన్ని బుధవారం హుజరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మొదటి వినాయకుడిని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎస్సారెస్పీ కెనాల్ లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కెనాల్ లో నీటిని నిల్వ చేయడం జరిగిందని దానికి తోడు నిమజ్జనం రోజున భారీ వర్షం పడడంతో ప్రజలతోపాటు భక్తుల్లో ఆనందం వెల్లి విరిసిందని ఆమె అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం కొనసాగేలా మున్సిపల్ పాలకవర్గం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా ప్రశాంతంగా నిమజ్జనం



కాంగ్రెస్ వైపు జోరు వాన.. కన్నీళ్లు బీఆర్ఎస్ వైపు..



కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా గణనాథులకు ఘన వీడ్కోలు

కరీంనగర్ జిల్లాలో వైభవంగా వినాయక నిమజ్జనాలు

పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా ముగింపు





కరీంనగర్, సెప్టెంబర్ 23(సింగిడి): తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులకు కరీంనగర్ జిల్లా ప్రజలు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. కరీంనగర్ నగరంతో పాటు హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి తదితర పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో వినాయక విగ్రహాలను శోభాయాత్రలుగా తరలించి నిమజ్జనం చేశారు. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, గణపతి నామస్మరణలతో నిమజ్జన కేంద్రాలు సందడిగా మారాయి. కరీంనగర్ నగర పరిధిలో సుమారు నాలుగు వేల విగ్రహాలను నిమజ్జనానికి తరలించగా, కొత్తపల్లి, మానకొండూరు, చింతకుంట ప్రాంతాల్లో ప్రత్యేక నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేశారు. క్రేన్లు, విద్యుత్ వెలుగులు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలతో పాటు గజ ఈతగాళ్లు, వైద్య బృందాలను అందుబాటులో ఉంచారు. హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి ప్రాంతాలతో పాటు గ్రామాల్లోనూ నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గణనాథులను తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.నిమజ్జనోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలు, వైద్య, పారిశుద్ధ్య, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

కాళేశ్వరంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



మహాదేవపూర్ సెప్టెంబర్ 23 (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సిరువంచ అంతర్ రాష్ట్ర బ్రిడ్జిపై ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి నిమజ్జనానికి వినాయకులు వస్తాయని, నిమర్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా గోదావరి నది వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్రేన్లను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీవో రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం

ఏడిఏ శ్రీపాల్



మహాదేవపూర్ సెప్టెంబర్ 23 (సింగిడి): నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీపాల్ అన్నారు. మండలంలోని అన్నారంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నారం-2 డీసీఎంఎస్ ఎరువుల దుకాణంలో ఫర్టిలైజర్ అమెండ్ మెంట్ చేయకపోవడంతో ఆషాపు యజమానికి స్టాప్ సేల్స్ ఇచ్చారు. ఎరువుల దుకాణాలలో ఎలాంటి అవకతవకలు జరిగిన కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వ్యవసాయ శాఖ ఎం ఏ ఓ శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, రాంబాబు, తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

మై హోమ్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



కోదాడ, సెప్టెంబర్ 23 (సింగిడి): మై హోమ్ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు, ఎస్టేట్ సిబ్బంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో మై హోమ్ ఎస్టేట్ వైస్ చైర్మన్ వినోద్‌రావు, జీఎం రాజశేఖర్, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, పీఎస్‌టీ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ విష్ణువర్ధన్ రావు, అశోక్, ఎనేపల్లి శ్రీనివాసరావు, కొండలరావు, బాలు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా, మండల, డివిజన్ పదవులకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా ఓబీసీ ఇంచార్జ్ జిల్లాపల్లి పరమేష్



వరంగల్, సెప్టెంబర్ 23 (సింగిడి): వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా, మండల, డివిజన్ స్థాయి పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఓబీసీ రాష్ట్ర నాయకులు, జిల్లా ఓబీసీ విభాగం ఇన్‌చార్జ్ శ్రీ జిల్లాపల్లి పరమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య గారు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ గారి సమక్షంలో పలువురు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్, పగిళ్ల రాజు, తోట మురళి ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లోండ రమేష్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఓబీసీ పదవుల ఆశావహులు పాల్గొన్నారు.

నూతన తీర్థాల పనులను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

మహాదేవపూర్ సెప్టెంబర్ 23 (సింగిడి): రాబోయే గోదావరి పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగే అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రంలో నూతన తీర్థాల అభివృద్ధి పనులను , పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పనకు అవసరమైన రహదారి నిర్మాణ పనులను వీర్వంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. సిరోంచ అంతర్రాష్ట్ర బ్రిడ్జి నుంచి ప్రధాన ఘాట్ వరకు సుమారు రెండు కిలోమీటర్లు, సరస్వతి ఘాట్ నుంచి పక్షి తీర్థం వరకు 0. 8 కిలోమీటర్ల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయుచున్న ఐదు తీర్థాల ప్రతిపాదిత స్థలాలను ఆయన పరిశీలించారు. అవసరమైన మౌలిక వసతులు, రహదారి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ఆదిముక్తిశ్వర దేవాలయం





నుంచి సరస్వతి ఘాట్ వరకు భూసేకరణ పూర్తయిన శాశ్వత రహదారి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నిమజ్జన ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వే పనులపై కన్నెపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి రిసర్వే పనులను వేగవంతంగా నిర్వహిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, మండల సర్వేయర్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడకు బుల్లెట్ రైలు వస్తే.. వైద్య సేవలకు ఊతం

అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్, చెన్నైకి వేగంగా చేరుకునే అవకాశం

ప్రాంతీయ అభివృద్ధికి బుల్లెట్ రైలు మార్గం కీలకం

తెలంగాణ ఉద్యమకారుడు, ఎం.ఎస్. సర్జన్ డాక్టర్ దశరథ్



కోదాడ, సెప్టెంబర్ 23 (సింగిడి): హైదరాబాద్--చెన్నై బుల్లెట్ రైలు మార్గాన్ని కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఎం.ఎస్. సర్జన్ డాక్టర్ దశరథ్ కోరారు. కోదాడలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన బుల్లెట్ రైలు సాధన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోదాడ మీదుగా బుల్లెట్ రైలు నడిస్తే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతోపాటు అత్యవసర వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయన్నారు. తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లోని ప్రత్యేక వైద్య సేవలను తక్కువ సమయంలో పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. బుల్లెట్ రైలు మార్గం ఏర్పాటుతో కోదాడకు పారిశ్రామిక, వాణిజ్య, విద్యా రంగాల్లోనూ ప్రయోజనం కలిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కోదాడ మీదుగా మార్గం ఏర్పాటుపై దృష్టి సారించాలని కోరారు.

గణంగా గణపతి పూజలు

- ఘనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

కోదాడ, సెప్టెంబర్ 23 (సింగిడి): కోదాడపట్టణంలోని భవానీనగర్‌లో మహా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం భక్తులు, స్థానికులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భక్తి కార్యక్రమాలతోపాటు ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని తెలిపారు.భవానీనగర్‌లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని అందించారు. దీంతో భవానీనగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..



ప్రజలందరినీ ఒకచోట చేర్చి అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముండ్రా రామారావు, ధరావత్ హాజీ నాయక్, చెరుకూరి ప్రభాకర్ రావు, ఇర్ల రోజా రమణి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి బాడిశ రామారావు, విగ్రదాత తుములూరి సీతారామరాజు, వెంకటరెడ్డి నాగేశ్వరరావు సుదర్శన్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, టి నాగేశ్వరరావు మహేశ్వర్ రెడ్డి లచ్చిరెడ్డి, డి సి వెంకటరెడ్డి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

పటిష్ట బందోబస్తు.. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

డీజేలు, బాణసంచాకు అనుమతి లేదు

ఎస్పీ నరసింహ



కోదాడ, సెప్టెంబర్ 23 (సింగిడి): గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ మంగళవారం కోదాడ పెద్దచెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కేంద్రం, విగ్రహాలు వచ్చే మార్గాలు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, విద్యుత్, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిమజ్జన కేంద్రం వద్ద క్రేన్లు, గజ ఈతగాళ్లు, తగినంత లైటింగ్ అందుబాటులో ఉంచాలని సూచించారు. శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట్ల వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించాలని తెలిపారు. యువత సంయమనం పాటిస్తూ శాంతియుతంగా శోభాయాత్ర నిర్వహించాలని సూచించారు. డీజేలు, అధిక శబ్ద సౌండ్ సిస్టమ్స్, బాణసంచాకు అనుమతి లేదని స్పష్టం చేశారు. బుధవారం రోజునే నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పట్టణ ఎస్ఐలు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

11,289 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు

- ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- పథకాల ప్రయోజనాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 23 (సింగిడి): అనంతగిరి మండల పరిధిలో 11,289 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. అనంతగిరి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి,



ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్, మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు

ఓపెన్ యూనివర్సిటీలో విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం



ఆలేరు, సెప్టెంబర్ 23 (సింగిడి): విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తున్నట్లు యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి.ధర్మానాయక్ తెలిపారు. ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మానాయక్ మాట్లాడుతూ 2026 విద్యాసంవత్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానం ద్వారా విద్యను అందిస్తున్నామని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల్లో వ్యాపార అభివృద్ధి, ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేలా మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలతో పాటు స్వయం ఉపాధి దిశగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదువుకోవాలనుకునే విద్యార్థులు ప్రవేశ గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జే.రాజారామ్, కోఆర్డినేటర్ ఎస్.జ్యోతి, జాక్ట్ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

ఆలేరు, సెప్టెంబర్ 23 (సింగిడి): ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌలు డిమాండ్ చేశారు. ఆలేరు మండల కమిటీ సమావేశం బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



మండలంలోని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట్ల వెంటనే నియమించి ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. మంతపురి, సాయిగూడెం గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని కోసం ఎదురుచూస్తున్న వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. దళిత, గిరిజన కుటుంబాలకు అంబేద్కర్ పథకం కింద రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పనుల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, పారుపల్లి సత్తయ్య, చౌడబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఆలేరు, సెప్టెంబర్ 23 (సింగిడి): గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఆలేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ బి.జగన్‌మోహన్ సిబ్బందితో కలిసి నిమజ్జన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను తనిఖీ చేశారు. నిమజ్జన ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. రద్దీ ప్రాంతాల్లో భద్రతను నిరంతరం పర్యవేక్షించేలా కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేశారు. రాత్రివేళ భక్తులకు ఇబ్బందులు కలగకుండా వీధి దీపాలు, ప్రత్యేక ఎల్‌ఈడీ లైట్లను పరిశీలించారు. భక్తులు, వినాయక విగ్రహాలతో వచ్చే నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా,



సురక్షితంగా విజయవంతమయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మేనేజర్ జగన్‌మోహన్ సూచించారు.

జిమ్‌కు వెళ్లలేకపోతున్నారా?




ప్రస్తుత కాలంలో బిజీ జీవనశైలి కారణంగా చాలామందికి జిమ్‌కు వెళ్లడం లేదా ప్రత్యేకంగా వ్యాయామం చేయడానికి సమయం దొరకడం లేదు. అయితే ఆరోగ్యంగా ఉండాలంటే గంటల తరబడి వ్యాయామం చేయాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో చేసే చిన్నపాటి శారీరక కార్యకలాపాలు కూడా శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి సులభమైన, ప్రభావవంతమైన వ్యాయామాల్లో మెట్లు ఎక్కడం ఒకటి. ఎలాంటి ప్రత్యేక పరికరాలు లేకుండా ఎక్కడైనా చేయగలిగే ఈ వ్యాయామం శరీరాన్ని చురుకుగా ఉంచడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

గుండె ఆరోగ్యానికి మేలు
మెట్లు ఎక్కడం ఒక మంచి కార్డియో వ్యాయామంగా పనిచేస్తుంది. ఇది గుండె వేగాన్ని పెంచి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా మెట్లు ఎక్కడం వల్ల గుండె పనితీరు మెరుగై గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. మెట్లు ఎక్కే సమయంలో తొడలు, మోకాళ్ల చుట్టూ ఉన్న కండరాలు, తుంటి భాగం, పిరుదుల కండరాలు ఎక్కువగా పనిచేస్తాయి. దీంతో కండరాల బలం, ఓర్పు పెరిగి శరీర సమతుల్యత కూడా మెరుగుపడుతుంది.

కేలరీలు వేగంగా ఖర్చవుతాయి
సాధారణంగా నడకతో పోలిస్తే మెట్లు ఎక్కడం ద్వారా ఎక్కువ శక్తి వినియోగించబడుతుంది. దీంతో అధిక కేలరీలు ఖర్చై బరువు నియంత్రణలో ఉండటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి వ్యాయామంగా భావిస్తారు. రోజూ మెట్లు ఎక్కడం వల్ల గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడి శరీరానికి ఎక్కువ స్టామినా వస్తుంది. దీనివల్ల రోజువారీ పనులను అలసట లేకుండా చేయగలుగుతారు.

ఎముకల ఆరోగ్యం
మెట్లు ఎక్కడం బరువు మోసే వ్యాయామం (వెయిట్‌బేరింగ్ ఎక్సర్‌సైజ్) కాబట్టి ఎముకల సాంద్రతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలంలో ఎముకల బలాన్ని పెంచడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. మోకాళ్ల నొప్పులు, కీళ్లవాతం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు, తరచూ తల తిరిగే సమస్య ఉన్నవారు లేదా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే మెట్లు ఎక్కే వ్యాయామం చేయాలి. వృద్ధులు కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.



మెట్లు ఎక్కేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు
వ్యాయామాన్ని మొదట నెమ్మదిగా ప్రారంభించి క్రమంగా వేగాన్ని పెంచాలి. జారిపోని మంచి పట్టు ఉన్న బూట్లు ధరించడం మంచిది. అవసరమైతే మెట్ల రెయిలింగ్‌ను పట్టుకుని ఎక్కాలి. వ్యాయామం చేస్తున్న సమయంలో ఛాతీ నొప్పి, తీవ్రమైన ఆయాసం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆపి వైద్యుడిని సంప్రదించాలి. సరైన విధంగా, క్రమం తప్పకుండా మెట్లు ఎక్కడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శరీర ఫిట్‌నెస్, కండరాల బలం, బరువు నియంత్రణ వంటి అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



ఈ పాతకాలపు బెల్లం పాకం కూర తింటే ..?



రక్తం తక్కువగా ఉన్నవాళ్లు మందులు వాడేకన్నా ఇలా కూర చేసుకుని తింటే ఆ సమస్య నుంచి ఉపశమనం పొందుతారు. ఇది వరకు రోజుల్లో దీనిని ఎక్కువగా తినేవాళ్ళు. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. రుచిగా కూడా ఉంటుంది. దీనిని ఎలా తయారు చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం..



చిలకడ దుంప బెల్లం పాకానికి కావలసిన పదార్థాలు:
అరకిలో చిలకడదుంపలు, పావుకిలో బెల్లం, అర కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి, అర టేబుల్ స్పూన్ యాలకుల పొడి , కొద్దిగా తురిమిన కొబ్బరి, 10 జీడిపప్పు, 10 కిస్మిస్, ఒక కప్పు నువ్వులను తీసుకోవాలి. దీనిని సరైన కొలతలతో చేస్తే మంచి రుచి వస్తుంది.

చిలకడ దుంప బెల్లం పాకం తయారీ విధానం :
ముందుగా చిలకడదుంపలను తీసుకుని ఒకటికి రెండు సార్లు బాగా కడిగి దీనిని ఉడికించాలి లేదంటే వీటిని ఆవిరిలో కొద్దిగా ఉడికించాలి. ఆ తరవాత ఇవి చల్లారిన తర్వాత వీటి తొక్క తీసి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని ఒక గిన్నెలో పెట్టుకోవాలి.

చిలకడ దుంప బెల్లం పాకం తయారీ విధానం
స్టెప్ 1 : ఇప్పుడు ఒక గిన్నె గ్యాస్ పొయ్యి మీద పెట్టి దానిలో బెల్లం, అర కప్పు నీళ్లు పోసి దీనిలో వేసే బెల్లం మొత్తం కరిగే వరకు దీనిని బాగా వేడి చేయాలి. ఇలా అయ్యాక ఈ బెల్లం పాకాన్ని వేరు వేసి మళ్ళి ఇంకో సారి మళ్లీ స్టవ్‌పైన పైన పెట్టి వేడి చేయాలి. ఇలా చేస్తే కొద్దిగా గట్టిపడుతుంది.
చిలకడ దుంప బెల్లం పాకం తయారీ విధానం
స్టెప్ 2: ఇక ఇప్పుడు ఇది చిక్కబడిన తర్వాత దీనిలో ఉడకబెట్టుకున్న చిలకడదుంప ముక్కలను వేసి మిక్స్ అయ్యేలా కలపాలి. చివర్లో కొద్దిగా యాలకుల పొడి, ముందుగా పక్కన పెట్టుకున్న కొబ్బరిని 4 నిమిషాలు పాటు ఉడికించాలి. చిన్న పాన్‌లో 10 జీడిపప్పు, కిస్మిస్ లు పాకంలో వేయాలి. అంతే, చిలకడ దుంప బెల్లం పాకం రెడీ.

అప్పట్లో ఈ పలావ్ కోసం గంటల తరబడి వెయిట్ చేసేవాళ్లు..



అప్పట్లో ఈ పలావ్ కోసం చాలా దూరం వెళ్ళి తినేవాళ్లు. ఏదైనా పండుగ వస్తే రైతుల ఇంట్లో ఇప్పటికీ ఫుల్ ట్రెండింగ్ దీనిని అంత బాగా తింటారు. ఈ పల్లెటూరి స్టైల్ పలావ్ ఒకప్పుడు మారు మోగింది. మరి, అసలు లేట్ చేయకుండా దీనికి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం..

గుత్తి వంకాయ పలావ్ రెసిపీకి కావలసిన పదార్థాలు:
రెండు కప్పుల బాస్మతి బియ్యం, గుత్తి వంకాయలు 10, రెండు ఉల్లిపాయలు , 4 పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, పావు కప్పు పెరుగు, అర కప్పు పుదీనా, అర కప్పు కొత్తిమీర , మూడు టేబుల్ స్పూన్స్ నెయ్యి , మూడు టేబుల్ స్పూన్స్ నూనె, రుచికి సరిపడా ఉప్పును తీసుకోవాలి.

గుత్తి వంకాయ పలావ్ స్టఫింగ్ మసాలా:
పావు కప్పు వేరుశెనగలు, రెండు టేబుల్ స్పూన్స్ నువ్వులు, రెండు టేబుల్స్ స్పూన్స్ ఎండుకొబ్బరి , ఒక టేబుల్ స్పూన్ ధనియాలు , 10 ఎండుమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం, అర టీ స్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, ఇంకా కొద్దిగా చింతపండు గుజ్జు , రుచికి సరిపడా ఉప్పును తీసుకోవాలి.

గుత్తి వంకాయ పలావ్ తయారీ విధానం:
ముందుగా 10 గుత్తి వంకాయలను తీసుకుని బాగా కడిగి పక్కన పెట్టుకోవాలి. దీనిని చేసే రీతిలో చేస్తే రుచి పెరుగుతుంది. దీనిలో వేసే స్టఫింగ్ మసాలానే రుచి, మంచి సువాసనను ఇస్తుంది. ఆ తర్వాత బాస్మతి బియ్యాన్ని తీసుకుని 30 నిమిషాలు పాటు నానబెట్టికోవాలి. వంకాయలను కొద్దిగా వేయించాలి



గుత్తి వంకాయ పలావ్ తయారీ విధానం స్టెప్ 1: ఇంకా దీనిలో పుదీనా, కొత్తిమీర వేస్తె పలావ్‌కు మంచి రుచి వస్తుంది. ఇంకా చివర్లో మాసాలాలు వేసి 10 నిమిషాలు ఉంచితే పల్లెటూరి స్టైల్ రుచి వస్తుంది. ఈ పలావ్‌ను ఉల్లిపాయ రాయితాతో తింటే మంచి టేస్ట్ వస్తుంది. ఇంకా దీన్లో నెయ్యి వేస్తే పలావ్ రుచి రెట్టింపు అవుతుంది.

గోపీచంద్ అకాడమీతో చుప్పస్ పుట్‌వేర్ ఒప్పందం

హైదరాబాద్, (సింగిడి) :
చుప్పస్ పుట్‌వేర్ పి. గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీతో ఏడాది కాలానికి 'అధికారిక పుట్‌వేర్ రికవరీ భాగస్వామి'గా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్, చుప్పస్ వ్యవస్థాపకుడు యశేష్ ముఖి మాట్లాడుతూ.. క్రీడాకారుల అభిప్రాయాల ఆధారంగా రికవరీ ఫుట్‌వేర్‌ను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా అకాడమీలో బ్రాండింగ్, అథ్లెట్ల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఉత్పత్తుల అభివృద్ధి చేపట్టనున్నట్లు వెల్లడించారు.



ఈ20 పెట్రోల్‌తో మైలేజీ తగ్గేమాట వాస్తవమే కానీ: కేంద్రం

దిల్లీ: 20 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల కొన్ని వాహనాలలో మైలేజీ తగ్గే మాట వాస్తవమే అని కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ అంగీకరించింది. అదే సమయంలో అధిక ఆక్టేన్ రేటింగ్, అధిక పికప్, కర్బన ఉద్గారాల తగ్గింపు వంటి ప్రయోజనాలను విస్మరించకూడదని పేర్కొంది. ఇథనాల్ కలిపిన పెట్రోల్ ప్రోగ్రామ్‌పై విమర్శలు వస్తున్న వేళ చమురు మంత్రిత్వ శాఖ 'సందేహాలు – సమాధానాలు' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను శుక్రవారం విడుదల చేసింది.



తొందరపాటు కాదు
ఈ20 పెట్రోల్ వినియోగాన్ని ఆగమేఘాల మీద అమల్లోకి తెచ్చారన్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. సైంటిఫిక్ పరీక్షలు, ఆటోమొబైల్ తయారీదారులతో సంప్రదింపులు, దేశీయంగా ఇథనాల్ ఉత్పత్తి పెంపు చేపట్టిన అనంతరమే దశలవారీగా ఈ20 పెట్రోల్ వినియోగాన్ని తీసుకొచ్చినట్లు కేంద్రం పేర్కొంది. 2001లో పైలట్ ప్రాజెక్ట్ లాంచ్ అవ్వగా.. 2006 నాటికి దేశంలోని పలు చోట్ల 5 శాతం బ్లెండింగ్ అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు 1.5 శాతం ఇథనాల్ బ్లెండింగ్ విధానమే అమల్లో ఉందని తెలిపింది. 2022 నాటికి 10 శాతానికి, 2025-26 నాటికి 20 శాతం బ్లెండింగ్‌ను దశలవారీగా సాధించగలిగామని తెలిపింది.

పాత వాహనాలు పాడవుతాయా?
పాత వాహనాలు పాడవుతాయన్న ఆందోళనలపై స్పందిస్తూ.. దేశవ్యాప్త వినియోగానికి ముందు ఈ20 వాహనం ఇంజిన్ మన్నిక, ఇంధన వ్యవస్థలు, మెటీరియల్ అనుకూలత, తుప్పు నిరోధకత, ఉద్గారాలకు సంబంధించి విస్తృతమైన పరీక్షలకు నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రియల్ వరల్డ్ కండీషన్స్‌లో ఈ20 వల్ల తుప్పు పట్టడం, విడిభాగాలు దెబ్బతినడం వంటివేవీ సర్వీస్ చేసిన వాహనాల్లో నిరూపితం కాలేదని పేర్కొంది. మారుతీ సుజుకీ, హీరో మోటోకార్ప్ కంపెనీల అభిప్రాయాలనూ ఉటంకించింది.

వేర్వేరు సాధ్యం కాదు..
పెట్రోల్ రకాన్ని వినియోగదారులు ఎంచుకునేలా ఫ్యూర్, ఈ10, ఈ20 ఇంధన ఆప్షన్లు ఇవ్వాలన్న డిమాండ్లపైనా కేంద్రం స్పందించింది. ఆ స్థాయిలో సప్లయ్ చైన్‌లు నిర్వహించడం వల్ల లాజిస్టిక్ ఖర్చులు పెరుగుతాయని తెలిపింది. దేశంలో ఉన్న లక్షకుపైగా రిటైల్ ఔట్‌లెట్లకు ఇంధన పంపిణీ ప్రక్రియ సంక్లిష్టంగా మారుతుందని వివరించింది.

ధర ప్రస్తావన
ఈ20 పెట్రోల్ ధర గురించి స్పందిస్తూ.. రైతులకు మెరుగైన ఆదాయం అందించే ఉద్దేశంతో ఇథనాల్ సేకరణకు ఒక నిర్దిష్ట మొత్తం నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది. ఒకవేళ అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఈ20 పెట్రోల్ ధరనే.. సాధారణ పెట్రోల్ ధర కంటే కాస్త ఎక్కువగా ఉంటుందని తెలిపింది. కాబట్టి సంప్రదాయ పెట్రోల్ కంటే చౌకేమీ కాదని పేర్కొంది.


రూ. 1.97 లక్షల కోట్లు ఆదా
ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ వల్ల రూ. 1.97 లక్షల కోట్ల విదేశీ మారకం ఆదా అయ్యిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సుమారు 316 లక్షల టన్నుల క్రూడాయిల్ దిగుమతుల్ని, 952 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగామని గణాంకాలతో వివరించే ప్రయత్నం చేసింది. 2014-15 నుంచి ఇప్పటి వరకు ఇథనాల్ సప్లయ్ వల్ల రైతులకు రూ. 1.66 లక్షల కోట్లు ఆదాయం సమకూరిందని పేర్కొంది. కాబట్టి ఈ20 పెట్రోల్ గురించి అవాస్తవ సమాచారాన్ని విశ్వసించొద్దని కేంద్రం పౌరులకు సూచించింది.

భారీ లాభాలతో ముగిసిన సూచీలు.. 24,200 పైకి నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. దీంతో బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్కరోజే దాదాపు రూ. 6 లక్షల కోట్లు పెరిగి రూ. 482 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,395.63 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,741.82) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 77,642.23 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 827.57 పాయింట్ల లాభంతో 77,569.39 వద్ద ముగిసింది. నిఫ్టీ 244.10 పాయింట్ల లాభంతో 24,206.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.31గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, టెక్ మహీంద్రా, బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ట్రెంట్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.17 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్సు 4,108 డాలర్ల వద్ద కొనసాగుతోంది. షాంఘై మినహా ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లూ లాభాల్లో ట్రేడింగ్‌ను ఆరంభించాయి.



ఆల్కహాల్ కలిసిన మందులకూ చీటీ తప్పనిసరి

దిల్లీ: ఆల్కహాల్ కలిగిన ఔషధాల విక్రయానికి సంబంధించిన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం కఠినతరం చేసింది. 12 శాతం కంటే ఎక్కువ ఇథైల్ ఆల్కహాల్ కలిగిన ఔషధాలను లైసెన్స్ లేకుండా విక్రయించడానికి వీల్లేదని స్పష్టంచేసింది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఈ మందులను విక్రయించాలని పేర్కొంది. 12 శాతం కంటే ఎక్కువ ఇథైల్ ఆల్కహాల్ కలిగి 30 మిల్లీలీటర్ల కంటే పెద్ద సీసాల్లో విక్రయించే సిరప్‌లు/టానిక్‌లను షెడ్యూల్ ఎ1 పరిధిలోకి తీసుకొస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.



కొన్ని రకాల దగ్గు సిరప్‌లు, టానిక్‌లలో ఆల్కహాల్ శాతం ఎక్కువగా ఉంటోంది. దీంతో వాటిని చికిత్స కోసం కాకుండా మత్తు కోసం దుర్వినియోగం చేస్తున్నారంటూ పలు రాష్ట్రాల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (ఐఎడీబీ), డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ (ఐడీసీ) సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. దీనివల్ల అవసరమైన రోగులకు ఈ ఔషధాలు ఎప్పటిలాగే అందుబాటులో ఉంటాయి.

జెరోదా vs గ్రో.. నితిన్ కామత్ పోస్ట్‌తో 'ఎక్స్' వార్

ఆన్‌లైన్ పెట్టుబడి సంస్థల్లో ట్రేడింగ్ ఛార్జీల విధానాల విషయంలో.. దేశంలోని రెండు ప్రధాన బ్రోకరేజీ ప్లాట్‌ఫామ్‌ల మధ్య బహిరంగ వాగ్వాదం నెలకొంది. ఈ అంశంపై జెరోదా సీఈఓ నితిన్ కామత్ 'ఎక్స్'లో స్పందిస్తూ.. 'గ్రో'పై పరోక్ష విమర్శలు గుప్పించారు. దీంతో 'గ్రో' కూడా దీటుగా బదులిచ్చింది. ఇంతకీ వివాదం ఏంటంటే..? మ్యూచువల్ ఫండ్స్ ట్రేడింగ్ విధానాలపై నితిన్ కామత్ స్పందిస్తూ.. "2010లో మేం డిస్కౌంట్ బ్రోకరేజీని ప్రారంభించినప్పుడే.. ఇన్వెస్టర్ల పెట్టుబడి మొత్తం చిన్నదా.. పెద్దదా అనే సంబంధం లేకుండా స్థిరమైన ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నాం. ఒక లావాదేవీని పూర్తి చేయడానికి మేం చేసే పని ఒకేలా ఉన్నప్పుడు.. కస్టమర్లు ఎందుకు విభిన్న రుసుములు చెల్లించాలనేదే మా ఉద్దేశం. కస్టమర్లు పెద్దమొత్తాల్లో పెట్టుబడి పెట్టినంత మాత్రాన.. ట్రేడింగ్ విధానంలో ఎలాంటి అదనపు శ్రమ ఉండదు. ఇదే లాజిక్‌ను మేం మ్యూచువల్ ఫండ్స్‌కు కూడా అమలు చేస్తున్నాం. అందుకోసమే ప్రత్యేకంగా కాయిన్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. లావాదేవీలపై పర్సంటేజీ విధానంతో ఫీజులు వసూలు చేస్తున్నప్పుడు దాన్ని డిస్కౌంట్ బ్రోకరేజీ అని అనరు. ఇక, మాతో పాటే మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫామ్స్‌ను ప్రారంభించిన కంపెనీలు ఇప్పుడు కన్పించకుండా పోయాయి. లేదా కొత్త రంగాన్ని ఎంచుకున్నాయి. ఇంకొన్ని కంపెనీలు కస్టమర్లను ఆకట్టుకునేందుకు కొత్త కొత్త ఆఫర్లు ప్రకటిస్తున్నాయి" అని నితిన్ కామత్ రాసుకొచ్చారు.



ఇందులో ఎక్కడా ఆయన 'గ్రో' పేరును నేరుగా ప్రస్తావించలేదు. అయితే, ఇటీవల ఈ కంపెనీ మ్యూచువల్ ఫండ్స్ కోసం 'ప్రైమ్' సేవలను తీసుకురావడంతో నితిన్ కామత్ దాన్నుద్దేశించే పోస్ట్ చేశారని నెటిజన్లు చర్చించుకున్నారు. ఈ క్రమంలోనే 'గ్రో' స్పందిస్తూ కామత్‌కు కౌంటర్ ఇచ్చింది. "మా ఆఫర్లపై తప్పుడు సమాచార వ్యాప్తి జరుగుతోంది. 'ప్రైమ్' అనేది ఇన్వెస్టర్ల కోసం మా కంపెనీ తీసుకొచ్చిన అధునాతన ఫీచర్ మాత్రమే. ఏవి కొనాలి, ఏవి అమ్మాలి అనే దానిపై ఇన్వెస్టర్లకు గైడెన్స్ ఇచ్చే వేదిక. అంతేగానీ, మా ప్లాట్‌ఫామ్‌లో ఎలాంటి మార్పుల్లేవు. ప్లాన్లు, ఛార్జీలు అన్నీ గతంలో ఉన్నవే. కొందరు ఇన్వెస్టర్లు సొంతంగా ట్రేడింగ్ చేసుకోగలరు. మరికొందరికి గైడెన్స్ అవసరం. వారందరికీ సేవలందించేందుకే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చాం" అని గ్రో వివరణ ఇచ్చింది.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

నిమజ్జన వేళ నీటి సాయం





5 వేల వాటర్ బాటిళ్ల వితరణ
భక్తుల దాహార్తిని తీర్చటం సంతృప్తినిచ్చింది
బీసీ నేత కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి సెప్టెంబర్ 23 (సింగిడి): వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పెద్దపల్లి పట్టణంలోని జెండా ఏరియాలో సేవా కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, యువత, మహిళలు, చిన్నారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో సుమారు 5,000 వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. బీసీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు



ఉచితంగా తాగునీటిని అందించారు. ఎండ, రద్దీ మధ్య నిమజ్జనోత్సవంలో పాల్గొంటున్న భక్తులకు నీటి సౌకర్యం కల్పించడం ద్వారా మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

భక్తుల సేవే లక్ష్యంగా..

వినాయక నిమజ్జన వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే నేపథ్యంలో తాగునీటి అవసరాన్ని గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట్ల వాటర్ బాటిళ్లను అందజేశారు. నిమజ్జనోత్సవంలో సేవా కార్యక్రమానికి స్పందన, వాటర్ బాటిళ్ల పంపిణీ కార్యక్రమంపై భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పండుగ వేళ భక్తులకు అవసరమైన సౌకర్యం కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని చాటే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

గడ్డపోతారంలో ఘనంగా అన్నదానం

జిన్నారం , సెప్టెంబర్ 23(నినాదం) గడ్డపోతారం గణేశ్ మహోత్సవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణనాథుని ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్లు మమతా పెంటేష్, భాగ్యలక్ష్మి సుబ్రహ్మణ్యం, మాధవి శ్రీనివాస్, కార్తీక్, మల్లేష్, నవీన్, సత్యం, కృష్ణ, అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గడ్డపోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు నారబోయిన కుమార్, మద్దూరి లక్ష్మణ్ రావు, పి. శ్రీనివాస్ చారి, కె. సాయినాథ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఎంపీ శివశంకర్, యు. సత్యనారాయణ, బి. దేవయ్య, ఎం. శివ, కె. ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.



కొత్తపేటలో 33 అడుగుల బాపూజీ విగ్రహ
ప్రారంభోత్సవానికి సీఎం ఆహ్వానం

నవంబర్‌లో ప్రారంభోత్సవం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచన.. చేనేత సమస్యలపై సీఎంకు వినతిపత్రం.. పరిష్కారానికి సానుకూల స్పందన



ఎల్బీ నగర్,(సింగిడి):కొత్తపేట సెంటర్‌లో ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే 33 అడుగుల భారీ కాంస్య తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని పద్మశాలి సామాజిక ప్రముఖులు ఆహ్వానించారు. బుధవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో విగ్రహ ప్రారంభోత్సవానికి సీఎంను ఆహ్వానిస్తూ కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా కరపత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్ర మాన్ని నవంబర్‌లో నిర్వహించాలని సీఎం సూచించినట్లు పద్మశాలి నాయకులు తెలిపారు. కార్యక్రమానికి తగిన తేదీలను పరిశీలించి ఖరారు చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విగ్రహ ప్రారంభోత్సవం సందర్భంగా కొత్తపేటలో వేలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ పున్న గణేష్ నేత తెలిపారు.పద్మశాలీల ఐక్యతతో మరిన్ని సత్ఫలితాలు పద్మశాలీలు సమిష్టిగా ముందుకు సాగితే సామాజికంగా, ఆర్థికంగా మరిన్నిసత్ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకుం టూ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని నాయకులు వివరించారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కొండా లక్ష్మణ్‌ను 'బాపూజీ'గా సంబోధించారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనను 'తెలంగాణ జాతిపిత'గా పేర్కొనడం పద్మశాలి సమాజానికి గౌరవంగా భావిస్తున్నామని పున్న గణేష్ నేత తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చేనేత రంగ సమస్యలపై సీఎంకు వినతి

సమావేశంలో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత సహకార సంఘాలు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. చేనేత సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్ననిధులను విడుదల చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని నాయకులు కోరారు. వినతిప త్రంపై సీఎం సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ప్రధానంగా 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్నతిఫ్ట్ ఫండ్ ప్రభుత్వ వాటా నిధుల విడుదల, చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 18,005 మంది కార్మికులకు పెన్షన్ మంజూరు, చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ బకాయిల మాఫీ, పెండింగ్ నేతన్న భరోసా నిధుల విడుదల, చేనేత కార్మికుల పెండింగ్ బీమా మొత్తాల చెల్లింపు వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సహకార సంఘాల్లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని, పెండింగ్ జియో ట్యాగ్‌లను మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని కోరారు.అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు జారీ చేయడం, ముద్రా రుణాల సబ్సిడీని 50 శాతానికి పెంచడం, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మంజూరు చేయడం, గతంలో అమలు చేసిన 20 శాతం రిబేట్ పథకాన్నిపునరుద్ధరించడం, టెస్కో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయడం వంటి డిమాండ్లను కూడా వినతిపత్రంలో పొందుపరిచారు. నూలు, రంగులు, రసాయనాలు, చేనేత వస్త్రాలపై జీఎస్టీ తొలగించడంతో పాటు గ్రామపంచాయ తీలు, మున్సిపాలిటీలు, గ్రేటర్ కార్పొరేషన్లలో నిర్వహించే గ్రామసభల్లో చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు ప్రాతినిధ్యం కల్పించాలని నాయకులు కోరారు.

చేనేత రంగ పునరుజ్జీవనంపై దృష్టి అవసరం: గుజ్జ సత్యం

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి 33 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే ప్రయత్నమన్నారు. అయితే విగ్రహ నిర్మాణంతో పాటు బాపూజీ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడం, చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, చేనేత సహకార వ్యవస్థను బలోపేతం చేయడం కూడా సమాజం, ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన బాధ్యతలని గుజ్జ సత్యం పేర్కొ న్నారు.చేనేత రంగంలో పెండింగ్ నిధులు, సహకార సంఘాల ఆర్థిక ఇబ్బందులు, పెన్షన్లు, బీమా, నేతన్న భరోసా, మార్కెటింగ్ తదితర సమస్యలు పరిష్కారమైతే చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరు తుందని అన్నారు. కొత్తపేటలో జరిగే విగ్రహావిష్కరణను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా చేనేత, పద్మశాలి సామాజిక చైతన్యం, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలపై విస్తృత చర్చకు వేదికగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.“విగ్రహం 33 అడుగుల ఎత్తులో ఉండటం ఒక గుర్తింపు అయితే, బాపూజీ ఆశయాలను సమాజంలో మరింత ఎత్తుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి” అని గుజ్జ సత్యం అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి చేనేత మగ్గంపై రూపొందించిన చిత్రపటం బహూకరణ

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిరిసిల్లలో చేనేత మగ్గంపై ప్రత్యేకంగా తయారు చేసిన ఆయన చిత్రపటాన్ని పద్మశాలి ప్రముఖులు బహూకరించారు. చేనేత కళాకారుల నైపుణ్యానికి ప్రతీకగా ఈ చిత్రపటాన్ని అందజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మరపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గద్దం జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే ఈరావతి అనిల్‌కుమార్, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, టీపీఎస్ ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, టీపీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గుంతక రూప, ఏపీపీఎస్ మహిళా అధ్యక్షురాలు వసం దుష్యంతల, ఏపీపీఎస్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య, దసరా మేళ కమిటీ చైర్మన్ కౌకుంట్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

భీం భరత్‌ని కలిసిన డిసిసి అధ్యక్షురాలు
పారిజాతం నరసింహారెడ్డి



మొయినాబాద్ (సింగిడి): డిసిసి అధ్యక్షులుగా నియమితులైన చిగురింత పారిజాత నరసింహారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీం భరత్ అనంతరం నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి , చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ని మరియు వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్‌ని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి స్వాగతం తెలుపుతూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారికి శాలువతో ఘనం గా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. వీరితోపాటుగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన
చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



ఎల్బీ నగర్,(సింగిడి):: ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధి లోని ఈస్ట్ యాదవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, కాలనీ ప్రజలతో పాటు ప్రజలంద రికీ సుఖశాం తులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాపు, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి రఘు యాదవ్, కార్యవర్గ సభ్యులు యుగంధర్ రెడ్డి, వెంకటాచారి, భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, రామ్ రెడ్డి, మహిళా సభ్యులు సునీత, లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన
ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి (సింగిడి): కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త అరవింద్‌కు గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం అరవిం ద్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా అరవింద్‌కు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. అరవింద్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సమస్యను పరిష్కరించండి: సిపిఎం

అమరచింత,(సింగిడి):అమరచింత మున్సిపాలిటీ ఆఫీస్



ముందు బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేష్ కౌన్సిలర్ మాధవి కోఆప్షన్ సభ్యులు నూర్జహాన్ బేగం మాట్లాడుతూ బీసీ కాలనీ లో 7వ వార్డు త్రాగునీరు సమస్య తీవ్రం గా ఉంది పలుమార్లు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లిన సమస్య శాశ్వత పరిష్కారం కావడం లేదు కావున అధికారులు తాగునీరు సమస్యపై ప్రత్యేకమైన దృష్టి సారించి బీసీ కాలనీలో తాగునీల సమస్య రాకుం డా చూడాలని డిమాండ్ చేశారు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం వేసిన మంచినీళ్ల బోర్లను రిపేరు చేయించి ప్రత్యేక దృష్టి పెట్టాలని మిషన్ భగీరథ నీళ్ల పై మాత్రమే ఆధార పడకుండా మంచినీళ్ల బోర్ల లో నూతన మోటర్లు బిగించి బోర్లను డ్రిల్లింగ్ చేయాలని కోరారు సమస్యను మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లితే ఇంకా ఒక్కసారి సమస్య రాకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు డిసి రాజేందర్ రవి అంజి కాలనీవాసులు జాలికి పద్మ భాగ్యమ్మ సావిత్రి రాణి లత రేఖ శైలజ సుజాత స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తనూరులో పోషణ మాసం

గద్వాల ప్రతినిది (సింగిడి):జోగులంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని గ్రామం ఉత్తనూరు గ్రామంలో ని రైతు వేదికలో మండల స్థాయి పోషక మాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో జ్యోతి సిడిపిఓ ఆకాశ దీప్తిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు, పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు సూచించారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం అందించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పోషణ మాసం ఉద్దేశాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించి, పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ



సందర్భంగా గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొని పోషణపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కృష్ణవేణి, దేవేంద్రమ్మ, తెల్లమ్మ, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ మాసంతో ఆరోగ్యకర సమాజానికి బాటలు
“మన అంగన్‌వాడీ--మన బాధ్యత” థీమ్‌తో అవగాహన కార్యక్రమం

దుబ్బాక, (సింగిడి): పోషణ్ మాసం సందర్భంగా “మన అంగన్‌వాడీ–మన బాధ్యత” అనే థీమ్‌తో తిమ్మాపూర్ సెక్టార్ స్థాయి పోషణ్ మాసం కార్యక్రమాన్ని హబ్సీపూర్ రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మాసం కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆహార వైవిధ్యం, ప్రోటీన్ సమృద్ధిగా ఉండే ఆహారం, సం పూర్ణ పోషకాహారం ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలిం తలు, కిశోర బాలికలు, చిన్నారులకు అవగాహన కల్పిం చారు. పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్ మాట్లాడుతూ దుబ్బాక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పోషణ్ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా లభించే ఒక పూట సంపూర్ణ పోషకాహారాన్ని, అలాగే అంగన్‌వాడీ ప్రీ–స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత మాట్లాడుతూ పౌష్టికాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలోని లబ్ధిదారులు ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంపొందించుకుని అంగన్‌వాడీ సేవలను సద్వినీ యోగం చేసుకోవాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యుల సలహాలు పాటించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో రెండోసారి ఆడపిల్లకు జన్మనిచ్చిన కుటుంబాలకు చిన్నారుల కోసం బేబీ కిట్లను పంపిణీ చేశారు.అంగన్‌వాడీ సేవల్లో చురు కుగా పాల్గొంటున్న వారిని “పోషణ్ ఛాంపి యన్స్”గా అభినందించి, వారితో పోషణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల శ్రీలత, రామచం ద్రరెడ్డి, మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర, ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు రజిత, సుద్దిజ్ఞ, రేఖ, ఏఎన్ఎం రాజలక్ష్మి, ఆశా కార్యకర్తలు, తిమ్మాపూర్ సెక్టార్ పరిధి లోని అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వనరుల మ్యాపింగ్‌తో పనుల ప్రణాళిక

కోడేరు (సింగిడి): కోడేరు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో విబిజిరంజి పథకం పనులపై బుధవారం సదస్సు నిర్వహించారు. గ్రామంలోని వనరులు, భూగర్భ జలాల పెంపుసకు చేపట్టాల్సిన చర్యలపై రిసోర్స్ మ్యాప్ రూపొందించారు. ప్రజలంతా భాగస్వాములై పనులను వేగవంతం చేయాలని ఏపీవో నాగరాజు అన్నారు అదేవిధంగా వి బి జి రామ్ జి పనులపై ఏపీవో నాగరాజు ఈసీ సరిత ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో భూగర్భ జలాలు పెంపు కోసం రైతులు వారు వారి వ్యవసాయ పొలాల్లో పాంపొండు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు అదేవిధంగా వనరుల వినియోగంపై అవగాహన కల్పించారు రైతులు ప్రతి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పనులను వేగవంతం చేయాలన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకా శాలను రైతులు సద్వినీ యోగం చేసుకోవాలని వారు కోరారు పామ్ పాండు గుంతల నిర్మాణాల వల్ల వర్షపు నీరు గుంతల్లో చేరి భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని వారు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున్ సాంకేతిక సహాయకులు స్వామి మంజుల ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



మహాగణపతిం..
మనసా స్మరామి
డాక్టర్స్‌కాలనీలో గణేష్ నవరాత్రి వేడుకలు



ఎల్బీ నగర్,(సింగిడి): సింధూర వదనుడైన గణపతి రూపం వ్యక్తిత్వ వికాసానికి పాఠమని, ఆయన కుటుంబం జీవన వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తుందని డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. గణాధిపతి పూజలో సమిష్టి తత్వమే అంతర్లీన సందేశమని పేర్కొన్నారు. డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ శివ సూర్యనారాయణ ఆలయ ప్రాంగణంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ దాతలు ఏ. నాగేశ్వరరావు–శారద దంపతులు, లెంకజ్–మహాలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి రోజు పూజా కార్యక్రమం లో వక్కలంక శ్రీనివాసరావు–అన్నపూర్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్స్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నా మని తెలిపారు. లడ్డూ వేలంలో ప్రధాన లడ్డూను కాలనీ ఉపాధ్యక్షుడు తూముగంటి శ్రీనివాస్ దంపతులు రూ. 51,000కు, చిన్న లడ్డూను స్థానిక దేవాలయం వద్ద పూజా సామగ్రి దుకాణం నిర్వహిస్తున్న ఇందిర రూ. 10,100కు దక్కించు కున్నారని తెలిపారు. అనంతరం 23వ తేదీ ఉదయం 10 గంటలకు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడిని నిమజ్జనం చేశారు. కార్యక్రమం లో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జిగిని రామమూర్తి, వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, దయాకర్, నగేష్‌తో పాటు మహిళా అధ్యక్షురాలు మమత, సరిత, నిత్య, సంధ్య, వాణి, రేణుక, రజని, సునీత, రాధిక, చందన తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా గంట్ల సునీల్ నియామకం



బల్మూరు, (సింగిడి): బల్మూరు మండలం లోని పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన గంట్ల సునీల్ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సునీల్‌కు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంట్ల సునీల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని సునీల్ పేర్కొన్నారు.

తుమ్మన్ పేట లబ్ధిదారులకు
సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బల్మూరు (సింగిడి): బల్మూరు మండలం తుమ్మన్ పేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి (సీ యం అర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. తుమ్మన్ పేట గ్రామ సర్పంచ్ శ్రీ పుట్ట సురేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యం , వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట సురేష్ బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల రాంప్రసాద్ , ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆయుర్వేద దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు, (సింగిడి): ఆమనగల్లు మండల కేంద్రలోని 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీలో బుధవారం ఆయుర్వేద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఆయుర్వేద వైద్య విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో మంగళపల్లి ఉపసర్పంచ్ శ్రీను, సీహెచ్‌సీ వైద్యులు డా. ఊర్మిళ, డా. స్వాతి, ఫార్మసిస్టులు సత్యమ్మ, ఇందిర, హెచ్‌ఈఓ తిరుపతిరెడ్డి, ఉమాపతి, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ వేణుతో పాటు శ్రీను, గుజ్జరి శ్రీను, నరేష్, గోపాల్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

వరి, మినుము పంటల్లో
తెగుళ్లపై రైతులకు అవగాహన
కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో శిక్షణ, క్షేత్ర పరిశీలన



బిజినపల్లి, (సింగిడి): సల్కార్ పేట్ లో కృషి విజ్ఞాన కేంద్రం, పాలెం ఆధ్వర్యంలో ప్రత్తి, వరి, మినుము పంటల్లో తెగుళ్లు, పురుగుల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తి పంటలో ఆకులు ఎర్రబడ టానికి మెగ్నీషియం లోపంతో పాటు రసం పీల్చే పురుగుల ఉద్ధృతి కారణమయ్యే అవకాశం ఉందని సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఓ. షైలా తెలిపారు. పంట పరిస్థితిని బట్టి సిఫార్సు చేసిన మందులను మాత్రమే వినియోగించాలని, అనవస రంగా పురుగుమందులు పిచికారీ చేయవద్దని సూచించారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు వరి, మినుము పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉద్ధృతి గుర్తించగా, అగ్గితెగులు నివారణకు పంట పరిస్థితిని బట్టి సిఫార్సు చేసిన శిలీంద్రనాశకాలను వినియోగించాలని సూచించారు. మినుములో కాండం ఈగ, రసం పీల్చే పురు గులు, మారుకా మచ్చల పురుగు ఉద్ధృతి ఉన్నట్లు గుర్తించి, తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని రైతులకు వివరిం చారు. పురుగులు, తెగుళ్ల ఉద్ధృతిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఆర్థిక నష్టపరిధి ఆధారంగా మాత్రమే పురుగు మందులను వినియోగించాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి. మధు, గ్రామ సర్పంచ్ రాములు, 29 మంది రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన



అల్వాల్, (సింగిడి): ఆయుర్వేద డే(ధన్వంతరి జయంతి) సందర్భంగా ఉచిత ఆయుర్వేద క్యాంపు అవగా హన శిబిరము నిర్వహించిన డాక్టర్ శైలజ. మూడు రోజులగా ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ఆయు ర్వేదానికి ఆధ్యుడైన శ్రీ మహావిష్ణువు అవతారము ధన్వంతరి భగవాను డని పేర్కొన్నారు. పెందలకడనే నిద్రలేవాలని యోగ వంటి అలవాటు చేసుకోవాలన్నారు. ఆహార విషయాలలో తగిన జాగ్రత్తలను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు నని డాక్టర్ శైలజ తెలిపారు. కల్పించారు.అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అనగ్, వైద్యసిబ్బంది జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
భక్తులు పోలీసులకు సహకరించాలి.. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

జడ్చర్ల, (సింగిడి): జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో నిమజ్జన స్థలాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసర మైన ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు పోలీసులకు భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంత



వాతావరణంలో



వినాయక నిమజ్జనాలను నిర్వహించుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

జడ్చర్ల, (సింగిడి): ఎస్ఐఆర్-2026 ప్రక్రియ పురోగతిపై మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్/ఏఈఆర్ఓ, అదనపు తహసీల్దార్, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్, ఎన్నికల డీటీ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 23 నాటికి ఎస్ఐఆర్-2026లో నోటీసుల పంపిణీ 93.59 శాతం పూర్తయిందని, విచారణలు 45.33 శాతం పూర్తయ్యాయని ఈఆర్ఓ తెలిపారు. మిగిలిన విచారణలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే ఏఈఆర్ఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, వాటిని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఏఈఆర్ఓలను ఆదేశిం చారు. నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు లేదా ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని



రాజకీయ పార్టీల ప్రతినిధులను ఈఆర్ఓ కోరారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేందుకు సహకరించాలని, ఓటర్లు విచారణల్లో పాల్గొని సహకరించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు
అక్టోబర్ 7,8 తేదీల్లో రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్
జిల్లా యువజన & క్రీడల అధికారి టి.రామలింగేశ్వర్ గౌడ్

గద్వాల బ్యూరో (సింగిడి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ 2026--27లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయడానికి వివిధ క్రీడా విభాగాల్లో రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి అర్హత సాధించిన ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తొలుత సెప్టెంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించాల్సిన రాష్ట్ర స్థాయి ఎంపిక ట్రయల్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో పాల్గొనే ఉద్యోగు



లకు రవాణా మరియు ఇతర లాజిస్టిక్ ఇబ్బందులు తలెత్తకుం డా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా విడుదల చేసిన సవరించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్ 2026 అక్టోబర్ 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియం మరియు జింఖానా మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు/ప్రభుత్వ ఉద్యోగులు సవరించిన షెడ్యూల్‌ను గమనించి, తమకు కేటాయించిన క్రీడా విభాగం,తేదీ మరియు వేదిక ప్రకారం రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై, తదుపరి నిర్వహించనున్న అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికల్లో అర్హత సాధించిన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.

జూరాల సాగునీరు విడుదల రైతుల విజయశీ: సిపిఎం

అమరచింత, (సింగిడి): గత రెండు వారా లుగా జూరాల ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీటి విడుదల చేయాలని కోరుతూ రైతులు సిపిఎం కలిసి పోరాడి విజయం సాధించడం జరిగిందని సిపిఎం నాయకులు అన్నారు. బుధవారం అమరచింతలోని జిఎన్ భవనంలో పెరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎన్ గోపి. జిల్లా కమిటీ సభ్యులు ఎస్. రాజు బి. వెంకటేష్. సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు యస్ అజయ్ సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు.బుచ్చన్న శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ,జూరాల నుంచి నేడు నీరు విడుదల చేయడం రైతుల పోరాటానికి సిపిఎం మద్దతుగా ఆందోళనలు నిర్వహిం చడం తోటి రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని వారు తెలిపారు. సాగునీరు విడుదల పట్ల సిపిఎం పార్టీగా హర్షం వ్యక్తం చేశారు.ఇదే సందర్భంలో కర్ణాటక ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం జరుపుతున్న చర్చల్లో ఆల్మట్టి డ్యాం నుండి జూరాల



డ్యాంకు ఎన్ని టీఎంసీల నీరు అడుగుతున్నారు అనే దానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత నెల రోజులుగా రాష్ట్రంలో నిలిచినటువంటి రైతు బీమా ఇన్సూరెన్స్ కు ఎల్ఐసి కి ప్రభుత్వం ప్రీమియం కట్టకపోవడంతో రైతు బీమా అమలవుతుందా లేదా అనే ఆందోళనలో రైతు కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందనిహితవు పలికారు.గత బి ఆర్ ఎస్ హయంలో నిరంజన్ రెడ్డి మంత్రి గారు జూరాల నుండి నీళ్లు తరలించుకుపో యారని. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా డ్యామ్ పక్కలో ఉన్న గ్రామాలకు నీళ్లు వదలకుండా సుదుర ప్రాంతాలకు నీళ్లుతీసుకెళ్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. స్థానిక మంత్రి వాకిటీ శ్రీహరి చొరవ తీసుకొని డ్యాం పరిసర ప్రాంతాల చెరువులు రిజర్వాయర్లకు జూరాల నుంచి వదిలే నీరు ద్వారా నిండుగా నింపాలని డిమాండ్ చేశారు. రైతులు పార్టీలు పోరాడితే తప్ప ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి లేదని విమర్శించారు.రైతుల ఉద్యమ పట్ల అక్రమ అరెస్టులు నిర్బంధాలు సరికాదని విమర్శించారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.రైతుల పంటలు చేతికొచ్చే వరకు జూరాల డాం ద్వారా సాగునీరు రోజువారీగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి: ఎస్ఎఫ్ఐ

అమరచింత, (సింగిడి): ఆత్మకూర్ మండలం లోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, అనేక అక్రమాలకు పాల్పడుతు న్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే రాఘవ ఆరోపించారు. బుధవారం ఆత్మకూరు మండలం లోని ఎంఈఓ కార్యాల యంలో మండల ఎంఈఓ శ్రీనివాసులకు అధిక ఫీజులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ, ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారు.నోట్‌బుక్స్, టై, బెల్ట్, యూనిఫాం పేరుతో అదనపు వసూళ్లు,నోట్‌బుక్స్, టై, బెల్ట్, యూనిఫాం తదితరాల పేరుతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారు. వీటిపై అధికారులు ప్రత్యేకం గా దృష్టి సారించాలి. ఫీజుల్లో ఏకరూపత లేకపోవడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒకే విధమైన ఫీజు విధానం ఉండేలా చూడాలి. ఫౌం డేషన్ కోర్సుల పేరుతో అదనపు ఫీజులు కొన్ని ప్రైవేట్ పాఠ శాలల్లో ఐఐటి తదితర ఫౌండేషన్



కోర్సుల పేరుతో విద్యార్థుల నుంచి వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.

విద్యను వ్యాపారంగా మార్చవద్దు

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన పాఠశాలలను పూర్తిగా వ్యాపార కేంద్రాలుగా మార్చకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

అనుమతులు లేకుండా ప్రీ-ప్రైమరీ తరగతులు

కొన్ని పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిపై విచారణ చేపట్టాలి.మరుగుదొడ్లు, మౌలిక వసతులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలి. కాంపౌండ్ వాల్ లేకపోవడం కొన్ని పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల విద్యా ర్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. పాఠశాల భద్రతా ప్రమా ణాలను పరిశీలించాలి. పాఠశాల బస్సుల్లో అధిక సంఖ్యలో ప్రయాణంకొన్ని పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులను తరలిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. కావున, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లు, మౌలిక వసతులు, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై ఎంఈఓ తక్షణమే స్పందించి సమగ్రంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

మంత్రి వాకిటి ఆదేశంతో జూరాల ఎడమ కాలువకు సాగునీరు విడుదల





అమరచింత, (సింగిడి): రాష్ట్ర పశుసంవ ర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు, యువజన శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి ఫలితంగా జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేశామని గీతా పారిశ్రామిక ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ కేశం,నాగరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం జూరాల ఎడమ కలువ వద్ద సాగునీటిని విడుదల చేసి ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూమహబూబ్ నగర్ జిల్లా రైతుల సాగు నీటి సమస్యను మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, సీఎం వెంటనే కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లా డి చర్చలు జరిపారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక వెళ్లి చర్చించి, నెల రోజుల పాటు రోజుకు 5,000 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని కోరగా కర్ణాటక ప్రభు త్వం సానుకూలంగా స్పందించిం ది.ఇందులో భాగం గా జూరాల ఎడమ కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీరు విడుదల కార్యక్రమం ఊహించామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టూడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కాలువలకు వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని, సాగునీటి శాఖ అధికారుల షెడ్యూల్ పాటించాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

క్రషర్ హటావో.. ఆకుతోటపల్లి బచావో
క్రషర్ జోన్‌ను తక్షణమే నిషేధించాలి

ఆమనగల్లు, (సింగిడి): ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో క్రషర్, మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తుల ఆందోళన మూడో రోజుకు చేరింది. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేపట్టారు. క్రషర్ పనులను పూర్తిగా అడ్డుకునేందుకు గ్రామస్తులు, సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రషర్ తహసీ ల్దార్ కార్యాలయ ముందు నిరసన దీక్షలు చేపట్టారు. అక్రమంగా సాగుతున్న ఈ మైనింగ్, క్రషర్ జోన్‌ను తక్షణమే నిషేధించాలని గ్రామస్తులు అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. "క్రషర్ హటావో.. ఆకుతోటపల్లి బచావో" అనే నినాదాలతో గ్రామ రక్షణ కోసం ఆందోళనను తీవ్రతరం చేశారు.ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా లీజులు కేటాయించారని నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.తక్షణమే ఈ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సంఘీభావం తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా 22 -ఏ లో



ఉన్న ప్రభుత్వ భూమిని పట్టభూమిగా చూయించి, పంచాయతీ ఎన్ ఓ సి తీసుకోకుండా సర్వేనెంబర్ 304 లో 4.86 హెక్టార్ల భూమి లీజుకు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే క్రషర్, మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో శ్రీపాతి పుల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాతి శశిధర్ రెడ్డి, సింగం సీనయ్య, వీరేష్ గౌడ్,వొటికోట కృష్ణ, వార్డు సభ్యులు కంబాలపల్లి బాలు, షేక్ సాజిద్, విజయ్,కృష్ణయ్య, సతీష్ , శేఖర్ , అమరేష్, గోవిందు కొండయ్య, బర్ల వెంకటయ్య, రామచంద్రయ్య, శ్రీను, శివ,కుమార్, రాజు, అషు, కాజమ్, వెంకటేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గణపయ్యకు ఘనంగా పూజలు
బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు, (సింగిడి): ఆమనగల్లు మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డు పోస్ట్ ఆఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంచు కొండ విష్ణు, కరీం, సురేష్ నాయక్, సాయిబాబా, శంకర్, గాజుల వెంకటేష్, గుత్తి దామోదర్, మంచుకొండ చంద్రశేఖర్, గుత్తి శేఖర్, సారంగుల శివ, హరీష్, బజరంగ్ యూత్ సభ్యులు గుత్తి రాహుల్, లక్కీ సచిన్, యశ్వంత్, చరణ్, భరత్, బాబీ, హర్షిత్, శరత్, అజయ్, నాని, రిక్కీ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షలో మెడికల్ సీటు సాధించిన విద్యార్థి



ఆమనగల్లు, (సింగిడి): ఆమనగల్ లు మండల పరిధిలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ పూర్వ విద్యార్థి ప్రజ్ఞాన్ రెడ్డి తొలి ప్రయత్నంలోనే నీట్‌లో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 293వ ర్యాంకు సాధించి సిరిసిల్ల ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీ ఎస్ సీటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠ శాల చైర్మన్ చుక్క అల్లాజీ ఘనంగా సత్కరించి అభినందిం చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, శ్రీ.గత 25 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనత తమ లిటిల్ స్కాలర్స్ విద్యాసంస్థలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సావిత్రి, ప్రిన్సిపల్ చెన్నయ్య గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు శివలింగం హైమవతి, శ్రీజన్య, స్వాతి, స్వప్న తదితరులు ఉన్నారు.

అడిషనల్ కలెక్టర్ సమక్షంలో
ఘనంగా వినాయక నిమజ్జనం



జడ్చర్ల, (సింగిడి): జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనులో తొమ్మిదో రోజు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఐఏఎస్ హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్న, టౌన్ ప్లానింగ్ అధికారి లక్ష్మీపతి, ఏఈ గాయత్రి, ఆర్వో సలాం, సీనియర్ అసిస్టెంట్ ముజుబుద్దిన్, ఆర్ఐ నాగేష్‌తో పాటు వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్యనగర్ ఘనంగా గణపతి పూజలు



అల్వాల్, (సింగిడి): అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిసూర్యనగర్ కాలనీలో భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ పూజా కార్యక్రమంలో భక

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

ప్రజల సమస్యలు వెలుగులోకి తెచ్చే

జర్నలిస్టుల కాలనీకే సమస్యల వేదన!

జర్నలిస్టుల సమస్యలపై అధికారుల దృష్టి ఎప్పుడు?
గుంతల రహదారి పట్టించుకోని పాలకులు



పెబ్బేరు (సింగిడి): ఉదయం నిద్రలేవగానే ఎక్కడ సమస్య కనిపించినా.. అక్కడికి వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తీసుకురా వడం జర్నలిస్టుల బాధ్యత. ప్రజలకు తాగునీరు అందడం లేదంటే వార్త.. రహదారి దెబ్బతింటే కథనం, పారిశుద్ధ్యం లోపిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజా సమస్య ఏదైనా దానిని పాలకు లు, అధికారుల దృష్టికి తీసుకెళ్లే పని జర్నలిస్టులు నిరంతరం చేస్తున్నారు. కానీ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టు లు నివసించే కాలనీలోనే సమస్యలు పేరుకుపో తుండటం చర్చనీయాం శంగా మారింది. ప్రజల కోసం ప్రశ్నించే కలానికే గుంతల బాట! పెబ్బేరు జర్నలిస్టు కాలనీ రహదారి అధ్వానంగా మారి గుంతలమయంగా తయారైం ది. దుమ్ము, ధూళి తో పాటు వర్షం కురిస్తే గుంతల్లో నీరు నిలిచిపో వడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులే తమ కాలనీ సమస్యలతో అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల సమస్యలపై వార్తలు రా సే మాకు మా సమస్యలపై వార్త రా సే పరిస్థితి ఎందు కు వచ్చింది?" అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు కనిపించవా ఈ గుంతలు? ప్రజల సమస్యలపై స్పందించాలని సూచించే అధికా రులు తమ పరిధిలోని సమస్యల ను పరిష్కరించ డంలో ఎందుకు జాప్యం చేస్తున్నా రన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జర్నలిస్టు కాలనీ రహదారి పరిస్థితి అధికారుల దృష్టికి వెళ్లినా ఇప్ప టివరకు శాశ్వత పరిష్కారం లేకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇది కేవలం జర్నలి స్టుల సమస్యగా భావించకుండా.. ప్రజా రాకపోకలకు ఉపయోగ పడే ప్రధాన మా ర్గంగా గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. స్పందన లేకుంటే ప్రజల్లోకి సమస్య జర్నలిస్టుల కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతి నిధులు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టుల గొంతుకను కూడా అధికారులు వినాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక హామీలు కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

షూస్ పంపిణీతోపాటు గదుల కొరతపై గళం

కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో
విద్యార్థులకు షూస్ పంపిణీ
110 మంది విద్యార్థులకు
రెండే తరగతి గదులు వరండాలోనే బోధన
ఆగిపోయిన నాలుగు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలని ఉపాధ్యాయుల విజ్ఞప్తి



పెబ్బేరు (సింగిడి): పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభు త్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పాఠశా లలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. పాఠశాలలో ప్రస్తుతం సుమారు 110 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తుండగా, వారికి కేవలం రెండు తరగతి గదులు మాత్రమే అందు బాటులో ఉన్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. తరగతి గదుల కొరత కారణంగా ఒకే గదిలో కార్యాలయ గది, కంప్యూటర్ బోధనకు సంబంధిం చిన ఏర్పాట్లు చేయాల్సి వస్తోందని, దీంతో బోధనకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి పాఠాలు చెప్పాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల కోసం నిర్మిస్తున్న నాలుగు తరగతి గదుల భవనం ఇప్పటికే సుమారు 80 శాతం పూర్తయిందని, మిగిలిన పనులు పూర్తి చేసి భవనాన్ని విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఉపాధ్యాయులు కోరారు. కనీసం రెండు తరగతి గదులనైనా తక్షణమే అందుబాటులోకి తీసుకువస్తే విద్యార్థుల బోధనకు ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని పాఠశాల ఉపాధ్యాయ బృందం విజ్ఞప్తి చేసింది. మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరు గైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. కిష్టారెడ్డిపేట పాఠశాలలో తరగతి గదుల సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి రూ. 15 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. అర్హాంతరం గా నిలిచిపోయిన నాలుగు తరగతి గదుల పనులను త్వరలోనే ప్రారం భించి పూర్తి చేసి పాఠశాలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడిం చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థులకు ఏడాదికి రెండు జతల పాఠశాల దుస్తులు, బెల్టులు అందిస్తున్నామని, ప్రస్తుతం షూస్ పంపిణీ కూడా చేపట్టామని తెలిపారు. అక్టోబర్ 15 నుంచి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం అమలవుతోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సంక్షేమ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, సహకరించాలని జయరాములు కోరారు. పాఠశాల ఉపాధ్యాయుడు రవి మాట్లాడుతూ కిష్టారెడ్డిపేట పాఠశాలకు సామాజిక సేవా కార్యకర్త ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గతంలో పాఠశాలకు సౌండ్ సిస్టమ్‌ను అందించడంతో పాటు, అక్కమ్మ సహకారంతో విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేయించారని తెలిపారు. విద్యార్థులకు దుప్పట్లు కూడా అందించారని పేర్కొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యా యుల సమన్వయంతో అరకొర వసతుల్లోనూ పాఠశాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చదువుతో పాటు కంప్యూటర్ శిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అయితే తరగతి గదుల కొరత తమకు ప్రధాన సమస్యగా మారిందన్నారు. రెండు గదుల్లోనే కార్యాలయ నిర్వహణ, కంప్యూటర్ శిక్షణ, ఇతర పాఠశాల సామగ్రి నిల్వ చేయాల్సి వస్తోందని తెలిపారు. దీంతో విద్యార్థులకు తరగతి గదులు సరిపోక వరండాలో బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాఠశాలలో నెలకొన్న తరగతి గదుల సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం, ప్రజలు, పాత్రికేయులు తమ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఏపీసీ చైర్‌పర్సన్ బాలీశ్వరమ్మ, ఆరో వార్డు కౌన్సిలర్ తాటికొండ కృష్ణ, జెడ్పీ హెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. నరసింహ గౌడ్, ఎంపీపీఎస్ చెలిమిల్ల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, సామాజిక సేవా కార్యకర్త ఎద్దుల గోవర్ధన్ రెడ్డి, చెలిమిల్ల మాజీ ఉపసర్పంచ్ బొల్లెద్దుల రాముడు, సీఆర్‌పీలు రామేశ్వరమ్మ, వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల సాగునీరు విడుదల చేయించిన నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు



శ్రీరంగాపూర్, (సింగిడి): జూరాల ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న రైతుల పంటలకు సాగునీరు విడుదల చేయించేందుకు పోరాటం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి శ్రీరంగాపూర్ మండలం మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్ కృతజ్ఞత లు తెలిపారు. జూరాల కింద సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్న విషయాన్ని నిరంజన్‌రెడ్డి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. సాగునీరు విడుదల చేయాలని రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం స్పందించి సాగునీరు విడుదల చేసిందన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాగునీరు విడుదల చేయించడంలో చొరవ చూపిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి శ్రీరంగాపూర్ మండలం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అమరచింతలో కామ్రేడ్ చిన్న లచ్చన్న వర్ధంతి



అమరచింత, (సింగిడి): అమరచింతలో ఓ దళిత కుటుంబంలో పుట్టి పెరిగిన కామ్రేడ్ చిన్న లచ్చన్న ఎంపీటీసీ గా పనిచేయడమే కాకుండా, బీడీ కార్మికుల సమస్యలపై, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహించేవారు. బీడీ కార్మికుల ప్రధాన సమస్యలైన పి ఎఫ్, గ్రాట్యుటీ, జరిమానా లకు వ్యతిరేకంగా కార్మికులను సమీకరించి ఉద్యమాలు నడిపారు. బుధవారం అమరచింతలను సిపిఎం పార్టీ కార్యాల యం వద్ద లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. బీడీకార్మికుల ఇండ్ల కోసం పోరాడి అమరచింతకు వందల ఇండ్లను తీసుకువచ్చారు. తెల్లటి అంగీ, పైజామాతో, ఎర్రటి కండువాతో ప్రతిరోజూ ఉదయాన్నే లేచి వాడ వాడలా తిరుగుతూ బీడీ కార్మిక సమస్యలపై నిత్యం పోరాడిన యోధుడు చిన్న లచ్చన్న అని ఆ పార్టీ నాయకులు గుర్తుచేసుకున్నారు.

పిడుగుపాటుకు మహిళ మృతి...

ఇద్దరికి తీవ్ర గాయాలు

పంట పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తుండగా విషాద ఘటన
మృతురాలు కుమ్మరి లక్ష్మి - భర్త ఎనిమిదేళ్ల క్రితమే మృతి



పెబ్బేరు, (సింగిడి): వన పర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగూరు లో బుధవారం విషాద ఘటన చోటుచేసు కుంది. పంట పొలాల్లో వ్యవసా య పనులు చేసుకుంటున్న మహిళలపై పిడుగు పడటంతో ఒక మహిళ మృతి చెందగా, మరో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయ పడ్డారు. ఈఘటనతో సూగూ రు గ్రామం లో విషాదచాయలు అలుముకున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం సూగూరు గ్రామానికి చెందిన మహిళలు గ్రామ సమీపంలోని పంట పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకుంటు న్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా ఉరుము లు, మెరుపులతో కూడిన వాతావరణం ఏర్పడింది. అదే సమయంలో పిడుగు పడటంతో కుమ్మరి లక్ష్మి (36) తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు తెలి పారు. ఆమెతోపాటు ఉన్న అనురాధ, సువర్ణలకు తీవ్రగాయాలయ్యాయి. పిడుగుపాటు ఘటనతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన ఇద్దరు మహిళలను చికిత్స నిమి త్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తు తం అక్కడ వారికి వైద్యులు చికిత్స అందిస్తు న్నారు.

భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో జీవనం..

పిడుగుపాటులో మృతి చెందిన కుమ్మరి లక్ష్మికి భర్త ఎనిమిదేళ్ల క్రితమే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపా రు. భర్తను కోల్పోయిన అనం తరం కుమారుడు ధర్మేష్, కుమార్తె మల్లేశ్వ రితో కలిసి లక్ష్మి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కుటుంబా నికి ఆధారంగా ఉన్న లక్ష్మి ఆకస్మి కంగా మృతి చెందడంతో పిల్లలు, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపో యారు. లక్ష్మి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తూ సానుభూతి తెలిపారు. ఘటన పై వివరాల సేకరణ పిడుగుపాటు ఘటనపై స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు తెలిసింది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లిన సమయంలో పిడుగుపాటు సంభవించడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది.

పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం): పెబ్బేరు మండలం పాత సుగూరు గ్రామ మహిళా రైతు కూలీలు బుధవారం భారీ వర్షం కారణంగా పొలంలో పిడుగుపాటుకు గురై కుమ్మరి లక్ష్మీ మృతి చెందింది. ఈ విషయంతెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హుటాహుటిన వనపర్తిప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారికుమారుడిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నింపారు. అధైర్యపడవద్దనిఅండగా ఉంటానని హామీ ఇచ్చారు. షాక్ గురై స్వల్ప అనారోగ్యానికి గురైన సువర్ణ, అనురాధలను కూడా పరామర్శించారు. వైద్యులను వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్, మెకానిక్ శ్రీను, సర్పంచ్‌యాదమ్మ పరుశురాం, శ్రీను, వెంకటస్వామి, అద్వానీ, దశరథం, చిట్యాల రాము ఉన్నారు.



డిండి లిఫ్టును రద్దు చేయాలి

పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు పాదయాత్ర
మన వాటా మనం సాధించుకుందాం: జేఏసీ



గద్వాల ప్రతినిధి (సింగిడి): ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి అలంపూరు తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న పాదయాత్ర నిర్వహించనున్నట్లు చైర్మన్ వై. రామ్మోహన్ తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో దుందుభి నది ఒడ్డున ఉన్న ఉల్పూర నుంచి కల్వకుర్తి వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పీఆర్ఎల్ఐ నీటిని నల్గొండకు తరలించే డిండి లిఫ్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. చంద్రసాగర్, అమ్రాబాద్, జూరాల, గట్టు, శేర్పల్లి వద్ద లిఫ్ట్ పథకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 72 ప్రకారం తంగడి లిఫ్ట్ పథకాలను అమలు చేయాలని కోరారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్డీఎస్ కాలువకు సాగునీరు అందించాలని అన్నారు. 99, 100 ప్యాకేజీల పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల నుంచి ఉండవల్లి, మనోపాడు, అలంపూరు మండలాలకు నీరు విడుదల చేయాలని కోరారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు రైతులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొనాలని అలంపూర్ జేఏసీ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు వెంకట రాములు,గోపాల్ రెడ్డి బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, హనుమంతు ఎల్ఐసి జె యసి కన్వీనర్ ఉప్పల దేవన్న ఉత్తనూర్ సంజన్న, నక్కనరేష్ శ్రీకాంత్ తుప్పత్రాల ఆంజనేయులు పిలుపునిచ్చారు.

జూరాల నుంచి నీటి విడుదల
రైతుల పోరాట ఫలితమే

బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య



గద్వాల ప్రతినిధి (సింగిడి): బుధవారం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య మాట్లాడుతూ జూరాల నుంచి నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వారం రోజులుగా రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేపట్టారని, దాదాపు ఆరు గంటల పాటు రహదారిపై బైఠాయించి రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిందన్నారు. ఇది రైతుల పోరాటానికి, రైతుల ఆందోళనకు మద్దతుగా బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు నిరంతరం అండగా నిలిచారని తెలిపారు. ఆందో ళనలను అడ్డుకునేందుకు పలువురు బీఆర్ఎస్ నాయకులను గృహనిర్బంధం చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించినప్పటికీ పోరాటం ఆగలేదన్నారు. రైతుల హక్కుల కోసం ప్రశ్నించడం, తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడటం బీఆర్ఎస్ పార్టీ బాధ్యతగా కొనసాగుతుందని అన్నారు. ప్రజల కనీస అవసరాలు, రైతుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, వెంకటరాములు, రామాంజనే యులు, బతుకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి (సింగిడి): వెల్దండ మండల కేంద్రానికి చెందిన దండుగుల నారయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల కన్యాకుమారి జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల కన్యాకుమారి జోగయ్య 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ,మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్, వార్డు సభ్యులు శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, జంగా చారి, గోపాల్ చారి, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ల పరిశీలన







ఆమనగల్లు, (సింగిడి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ల పథకం మొదటి విడత క్షేత్రస్థాయి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఆమనగల్లు పురపాలక సంఘం పరిధిలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో కొనసాగుతున్న దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన అత్యంత పారదర్శకంగా, నిక్కచ్చిగా జరగాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారుడూ నష్టపోకుండా చూడాలని, అదే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షుణ్ణంగా సంబంధిత డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్ క్షుణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. వార్డులోని పలు ఇళ్లను స్వయంగా సందర్శించిన ఆయన, దరఖాస్తుదారుల వివరాలను సరిచూసి, సర్వే బృందాల పనితీరును పరిశీలించారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

అక్రమ ఇసుక రవాణా?
అధికారులకు కనిపించడం లేదా

అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం..
ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్



కల్వకుర్తి (సింగిడి): వంగూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతుల పేరుతో ఇసుక తరలింపు జరుగుతున్న ప్పటికీ, నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం.. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదం దలతో ఇసుక రవాణా సాగుతోందని, దీనిపై సంబంధిత అధికారులు తగిన స్థాయిలో నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని వారు అంటు న్నారు. అనుమతుల పేరుతో ఇసుక తరలింపులో అక్రమాలు జరుగుతు న్నాయనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణాను పర్యవేక్షించాల్సిన మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు, రవాణా పత్రాలు, తరలిస్తున్న ఇసుక పరిమా ణం తదితర అంశాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు, సంబంధిత వ్యక్తుల మధ్య కుమ్మక్కు జరిగిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని, దీనిపై ఉన్నతాధికా రులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేస్తు న్నారు. అక్రమ ఇసుక రవాణా నిజమే అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రికార్డ్ ధరలు పలికిన మైసిగండి గణపయ్య లడ్డులు



ఆమనగల్లు, (సింగిడి):: కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుల లడ్డూలు రికార్డు ధరలు పలికాయి. బుధవారం నిర్వహించిన వేలంపాటలో గ్రామంలోని పెద్ద వినాయకుని లడ్డును 4 లక్షల ఇరవై వేల తొమ్మిది వందల రూపాయికి దీపావత్ అనిల్ కుమార్, విజయ్ కుమార్,పలు వినాయక మండపాల కొలువుదిరిన వినాయక లడ్డులను పలువురు కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథులను ఊరేగింపు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ పద్మశ్రీ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సీఐ సైదిరెడ్డి,ఎస్ఐ రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్లాల్ నాయక్, ఉపసర్పంచ్ హిరా సింగ్, మాజీ ఎంపిపిలు శిరోలిపంతు, కమ్లి మోత్యా నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, రాము





నాయక్, మాజీ ఎంపిటిసి చక్రి మాజీ ఉపసర్పంచ్ రూప్సింగ్ నాయక్,చందన్, యమునా, అనిల్ కుమార్,విజయ్ కుమార్,లక్ష్మణ్, రాజు మల్లేష్,అమర్, చందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుపై దాడిని ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్

గద్వాల ప్రతినిధి (సింగిడి): జర్నలిస్టు నర్సింహులుపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ముందుగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సింహా లును కమిటీ సభ్యులు పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి దాడి ఘటనపై వినతిపత్రం సమర్పించారు. గద్వాల్ రూరల్ పరిధిలోని సంఘాల చెరువు సమీపంలో మంగళవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు పాత కక్షలతో దాడి చేసినట్లు తెలిపారు. భవిష్య త్తులో జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు బి. గిరిబాబు కోరారు. వాస్తవాలను తెలుసుకోకుండా జర్నలిస్టులను బెదిరించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, సురేష్, శ్రీనివాసులు, కేబీ తిమ్మప్ప, వీరన్న, మహ బూబ్, వరప్రసాద్, ఇలియాస్, విష్ణువర్ధన్ గౌడ్, సత్యం, రవి తదితరులు పాల్గొన్నారు.





ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
సింగిడి

తలుపునూరు దీక్షకు బీఆర్ఎస్ నేతల మద్దతు

జిల్లా మార్పు కోసం 100 రోజులుగా కొనసాగుతున్న దీక్ష

అఖిలపక్ష నాయకులకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నేతలు

'వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు' నినాదానికి మద్దతు



రేవల్లి, (సింగిడి): జిల్లా మార్పు కోసం తలుపునూరు గ్రామ అఖిలపక్ష నాయకులు చేపట్టిన దీక్ష బుధవారంతో 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రేవల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. 'వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు' డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ భీమన్న, మాజీ సర్పంచులు గౌతమి శివరాం రెడ్డి, రమేష్, సునీల్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నారాయణ, శ్రీరాములు, ప్రస్తుత గౌరీదేవిపల్లి సర్పంచ్ సురేందర్ రెడ్డి, రేవల్లి ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు అంకురి బాలస్వామి, మాసయ్య, తప్పెట రాము, నాగపూర్ ప్రతాపరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని దీక్ష చేస్తున్న నాయకులకు తమ మద్దతు తెలిపారు. 100 రోజులుగా దీక్ష కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంపై నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తలుపునూరు గ్రామస్తుల డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ పూజలు





తల్లాడ, (సింగిడి): తల్లాడలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. దగ్గుల పుల్లారెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద బుధవారం కలశ పూజ, గణేష్ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన గణనాథుడికి వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలశ పూజ అనంతరం గణేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించుకోవాలని అన్నారు. గణనాథుడి ఆశీస్సులతో తల్లాడ ప్రజలతో పాటు ప్రతి కుటుంబం సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గుడిపల్లి నారాయణ, షేక్ ఈసుబ్, దగ్గుల నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, కుసుమరాజు సత్యనారాయణ, లక్ష్మణరావు, మొక్క నరసింహారావు, ముత్యాల సైదర్ రావు, ముత్యాల కృష్ణ, అనుమోల రామకృష్ణ, మొక్క ఉపేందర్, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పినపాకలో మహాఅన్నదానం

అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



తల్లాడ, (సింగిడి): తల్లాడ మండలం పినపాక గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

దయానంద్‌కు ఘన సన్మానం

కార్యక్రమానికి హాజరైన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, మండల నాయకులు వెంకటనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నారుగూడెం వద్ద లారీ బోల్తా

వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పిన లారీ.. డ్రైవర్, క్లీనర్ సురక్షితం



తల్లాడ,(సింగిడి): తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున లారీ బోల్తా పడింది. ఏస్కూర్ నుంచి తల్లాడ వైపు వెళ్తున్న లారీ అన్నారుగూడెం గ్రామం వద్ద మరో వాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కకు వెళ్లడంతో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. భద్రాచలం నుంచి పేపర్ లోడ్‌తో లారీ వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంది.

భక్తిశ్రద్ధలతో గణపతి అన్నదానం



తల్లాడ, (సింగిడి): : అన్నారు గూడెం గ్రామంలోని ఆంజ నేయ స్వామి ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమా న్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు ప్రారంభించి భక్తులకు అన్నప్ర సాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపతి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. యువత సమిష్టిగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయడంపై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, పంచాయతీ కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బండి నరసింహారావు, దొడ్డ నరేష్, ఢిల్లీ, సాయి తదితర యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. యువకులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సిరిపురం మేజర్ ద్వారా త్వరగా నీరు విడుదల చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తల్లాడ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి..త్వరలోనే నీటిని విడుదల చేస్తాం..

రైతులు అధైర్యపడొద్దు: మంత్రి తుమ్మల



తల్లాడ,(సింగిడి): సిరిపురం మేజర్ ద్వారా తల్లాడ మండల రైతులకు సాగునీరు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మర్సకట్ల బాబు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. బుధవారం మంత్రి స్వగ్రామమైన గండుగలపల్లిలో ఆయనను కలిసి రైతుల సాగునీటి సమస్యను వివరించారు. సిరిపురం మేజర్ ద్వారా వచ్చే నీటిని వీలైనంత త్వరగా విడుదల చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సిరిపురం మేజర్ కాలువ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే నీటిని విడుదల చేస్తామని తెలిపారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాలువ నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగానే నీటి విడుదలలో కొంత ఆలస్యం జరిగిందని, ఈ విషయాన్ని రైతులు కూడా గమనించాలని మంత్రి సూచించారు. త్వరలోనే సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుండపోత వర్షంలోనూ మహా అన్నదానం..

వీరబాబు-వరలక్ష్మి దంపతుల సేవ.. నందమూరి యువసేన ఆధ్వర్యంలో భక్తుల సందడి



బిజినపల్లి,(సింగిడి): బిజినపల్లి మండలం గుడ్లనర్వ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి ఆలయ ప్రాంగణంలో వీరబాబు-వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నందమూరి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహా అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూలైన్లలో వేచి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు 200 నుంచి 300 మందికి పైగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నందమూరి యువసేన కమిటీ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. దీంతో భారీ వర్షం కురిసినా అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగింది. గణనాథుని సేవలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుపరి రాము, కత్తే శివలింగం, భీమని రాజు, మధు, మహేష్, సంతోష్, భాస్కర్, శీను, మేకల రాజు, శివశంకర్‌తో పాటు నందమూరి యువసేన కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వర్షాన్ని సైతం లెక్కచేయని భక్తి సందడి

సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు నేతృత్వంలో తల్లాడలో ఘనంగా కలశం ఊరేగింపు







తల్లాడ,(సింగిడి): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో బుధవారం కలశం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరికె. నాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ ఊరేగింపులో కాలనీ వాసులు, వ్యాపారులు, మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోరువానలోనూ జోష్ తగ్గలేదు

కలశం ఊరేగింపు కొనసాగుతున్న సమయంలో భారీ వర్షం కురిసినా భక్తులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. కలశాలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, భక్తిగీతాలకు అనుగుణంగా సందడి చేస్తూ ఊరేగింపును కొనసాగించారు. మహిళలు, చిన్నారులు, యువత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంతో తల్లాడ పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలు, ఉత్సాహం, ఐక్యతను చాటుతూ కలశం ఊరేగింపు ఆద్యంతం ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గురివిందల సుధా నాయుడు, కోడూరి రాము, ఆపతి రామారావు, చిహెచ్. కృష్ణ మూర్తి, పసుమర్తి శ్రీనివాసరావు,యూత్ కమిటీ సభ్యులు పసుమర్తి హరీష్, పెరికె మణిశంకర్, తొండపు తరుణ్, త్రివేణ్, గౌతమ్ వేమిశెట్టి, సోనూ ఎస్.కె., నవీన్ కొమ్మినేని, మనోజ్ కుమార్ గుర్రం, ఉదయ్, నిమ్మల మనోజ్, హేమంత్, సూర్య, వరుణ్, సాత్విక్ పాల్గొన్నారు.

వర్షం వస్తే సంతలో చిత్తడే.. వ్యాపారుల అవస్థలు

నీటితో నిండిపోతున్న సంత ప్రాంగణం.. బురదలోనే వ్యాపారాలు

కుటుంబ పోషణ కోసం తప్పడం లేదంటున్న వ్యాపారులు..

సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి



రేవల్లి, (సింగిడి): వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారపు సంతకు వర్షం కష్టాలు తెచ్చిపెడుతోంది. వర్షం కురిసిన ప్రతిసారీ సంత ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోవ డంతో పాటు బురద, చిత్తడిగా మారుతోంది. దీంతో కూరగాయలు, ఇతర వస్తువులు విక్ర యించేందుకు వచ్చే వ్యాపారులు, కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీటిలోనే వ్యాపారులు తమ సరుకులను ఏర్పాటు చేసుకుని విక్రయాలు కొనసాగించా ల్సి వస్తోంది. కుటుంబాన్ని పోషించుకోవడా నికి సంతకు రావడం తప్పదం లేదని, వర్షం వచ్చిన ప్రతిసారీ బురద, నీటిలోనే వ్యాపారం చేసుకోవాల్సి వస్తోందని పలువురు వ్యాపారులు, సంతకు వచ్చిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంత ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వకుండా డ్రైనేజీ, సరైన రహదారి సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కంటే చెన్నారావు

సీపీ సునీల్ దత్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన చెన్నారావు



తల్లాడ, (సింగిడి): తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా గత నాలుగేళ్లుగా విధులు నిర్వహించిన కంటే చెన్నారావుకు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ శాఖ పదోన్నతుల జాబితాలో ఆయనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ఏఎస్ఐగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా కంటే చెన్నారావు పదోన్నతి నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా పదోన్నతి పొందిన కంటే చెన్నారావు మాట్లాడుతూ.. తల్లాడలో విధులు నిర్వహించిన సమయంలో తనకు సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తల్లాడ ఎస్సై ఎన్. వెంకటకృష్ణతో పాటు తోటి పోలీసు సిబ్బంది అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లోనూ పోలీస్ శాఖకు, ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తానని చెన్నారావు తెలిపారు.

రేవల్లిలో చదువు చెప్పే చోట చితకబాదుడా?

ఒక ఘటనను మరవకముందే మరో ఘటన.. విద్యార్థులపై దాడుల ఆరోపణలు

కస్తూర్బా పాఠశాల ఘటన తర్వాత జడ్పీహెచ్ఎస్‌లో మరో విద్యార్థికి గాయాలు.. విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన.. విద్యాశాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు

రేవల్లి, (సింగిడి): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాలల్లోనే వారిపై దాడుల ఆరోపణలు వెలుగులోకి రావడం రేవల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒక ఘటనను ప్రజలు పూర్తిగా మరవకముందే మరో ఘటన వెలుగులోకి రావడంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాలల్లో క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై శారీరకంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇటీవల రేవల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులపై ఓ ఉపాధ్యాయురాలు దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను నిలదీశారు. ఈ ఘటనపై మండలంలో చర్చ జరుగుతుండగానే, రేవల్లి మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మరో విద్యార్థిపై ఉపాధ్యాయుడు దాడి చేశారనే ఆరోపణలు వెలుగులోకి రావడం కలకలం రేపింది.

ప్యాడ్‌తో కొట్టడంతో తలకు గాయం

జడ్పీ హెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి భానుప్రకాష్‌ను ఓ ఉపాధ్యాయుడు



ప్యాడ్‌తో కొట్టినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో విద్యార్థి తలకు బలమైన గాయం కావడంతో రెండు కుట్లు పడ్డాయని వారు చెబుతున్నారు. విద్యార్థికి గాయం కావడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుడిని ప్రశ్నించినట్లు సమాచారం. తమ పిల్లలను చదువుకునేందుకు పాఠశాలకు పంపిస్తే ఇలా దాడులకు గురికావడం ఏమిటని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరుస ఘటనలపై అధికారుల దృష్టి ఎప్పుడు?

ఒక ఘటనపై తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలోనే మరో ఘటన వెలుగులోకి రావడం విద్యాశాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది. విద్యార్థులపై దాడుల ఆరోపణలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు ఘటనలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. మండల ఎంఈఓ స్థాయిలో పాఠశాలల్లో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారా? ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎలా వ్యవహరిస్తున్నారనే అంశంపై ఎప్పటికప్పుడు పరిశీలన జరుగుతోందా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే పేరుతో శారీరకంగా దాడి చేయకుండా, సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించే విధంగా పాఠశాలల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. వరుసగా వెలుగులోకి వస్తున్న ఆరోపణలపై మండల విద్యాశాఖ అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థి తలపై ప్యాడ్‌తో కొట్టిన

టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

రెండు కుట్లు పడ్డాయని తల్లిదండ్రుల ఆరోపణ



రేవల్లి, (సింగిడి): వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని హాస్టల్‌లో ఉంటూ రేవల్లి జడ్పీ హెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి భాను ప్రకా ష్‌పై ఉపాధ్యాయుడు ప్యాడ్‌తో కొట్టి నట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనలో విద్యార్థి తలకు గాయమై రెండు కుట్లు పడ్డాయని తెలిపారు.

టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన భాను ప్రకాష్ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడని తల్లిదండ్రులు మల్లేష్, పార్వతమ్మ తెలిపారు. విద్యార్థిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిని వెంటనే విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

singidinews@gmail.com

శర్వానంద్ సరసన మానస

సినిమా సింగిడి
Cinma Singidi
గురువారం
24-9-2026

వరుస విజయాలతో దూసుకెళుతున్న శర్వానంద్ తన కొత్త చిత్రం కోసం ప్రముఖ దర్శకుడు శ్రీనువైట్లతో జట్టు కట్టారు. ఈ కలయికలో 'జార్జ్ క్రిష్' పేరుతో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే! రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఏటీవీ సమర్పిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమాలో కథానాయికగా మానస వారణాసి నటిస్తున్నట్టు చిత్రబృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో విజయాన్ని అందుకున్న అచ్చ తెలుగు కథానాయిక మానస. శర్వానంద్ – శ్రీనువైట్ల, శర్వానంద్ – మానస వారణాసి కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంగీతం: అనూప్ రూబెన్స్, ఛాయాగ్రహణం: కేవీ గుహన్, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా.



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737